



కోన శశిధర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ కోటేశ్వరరావు

'జన'సంద్రం

- పసుపుమయమైన ఆదోని, ఎమ్మిగనూరు
- జిల్లాలో చంద్రబాబు పర్యటన
- రైతు, చేనేతల సమస్యలు తెలుసుకున్న బాబు

ప్రజాశక్తి - ఆదోని/ఎమ్మిగనూరు/ఎమ్మిగనూరు రూరల్

ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాలు జనసంద్రమయ్యాయి. టిడిపి అధినేత చంద్రబాబు కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు గురువారం ఆదోని, ఎమ్మిగనూరులో పర్యటించారు. ఉదయం ఆదోనిలో రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఎమ్మిగనూరు మండలం కోటేకల్ నుంచి రోడ్ షో ద్వారా ఎమ్మిగనూరుకు చేరుకుని నగరంలో రోడ్ షో చేపట్టారు. చంద్రబాబు నాయుడుకు మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి కూడా చంద్రబాబు వాహనంపై ఉన్నారు. చంద్రబాబు రోడ్ షోకు భారీ స్పందన వచ్చింది. గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఎమ్మినగూరులోకి ప్రవేశించారు. వేల మంది కార్యకర్తలు పసుపు జెండాలు పట్టుకుని 'జై చంద్ర బాబు.. జై టిడిపి' అంటూ నినదించారు. దాదాపు 3 వేల స్కూటర్లతో భారీగా స్వాగతం పలికారు. రోడ్డుపై నిలుచున్న ప్రజలకు, వాహనదారులకు చంద్రబాబు అభివాదం చేశారు. ఎమ్మిగనూరు మండలం బొడబండలో రోడ్డు పక్కన ఉన్న కమ్మ రామాంజనేయులు పత్తి పొలంలోకి వెళ్లి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. నకిలీ విత్తనాలతో మోసపోతున్నామని రైతు ఆవేదనను చంద్రబాబు విన్నవించారు. బనవాసి ఫారం, పరమాన్ దొడ్డి క్రాస్, వెంకటగిరి రోడ్డు మీదుగా రోడ్ షో సాగింది. నలంద కళాశాల, వెంకటగిరి రోడ్డు మధ్య చంద్రబాబు అరగంట పాటు విశ్రాంతి తీసుకున్నారు. అనంతరం 6 గంటల రోడ్ షో సాగింది. హనుమాపురం వద్ద టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి స్వాగతం పలికారు. చంద్రబాబు కొద్ది సేపు ఆగి తిక్కారెడ్డితో మాట్లాడి కాన్వాయిపైకి తిక్కారెడ్డిని ఎక్కించారు. ఎమ్మిగనూరులో చేనేత కుటుంబాన్ని చంద్రబాబు పలుకరించారు. చేనేతలు తమ సమస్యలను చంద్రబాబుకు వివరించారు. కర్నూలు న్యాయ రాజధానిగా ఏర్పాటు చేయాలని విశాల గార్డెన్ వద్ద బిజెపి నాయకులు, న్యాయవాది పురుషోత్తమ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పోలీసులు పురుషోత్తమ రెడ్డిని అడ్డుకొని వెనక్కి పంపారు. అనంతరం ఫైర్ స్టేషన్, అన్నయ్య సర్కిల్, శివ సర్కిల్, ఆర్‌టిసి బస్టాండ్, సోమప్ప సర్కిల్, వాల్మీకి సర్కిల్, శ్రీనివాస టాకీస్ సర్కిల్, సోమేశ్వర టాకీస్ సర్కిల్ మీదుగా తేరు బజారుకు చేరుకున్నారు. శివ సర్కిల్ వద్ద కొంతమంది యువకులు మూడు రాజధానులు మద్దతు ఇవ్వాలని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. పోలీసులు వారిని వెనక్కి నెట్టేసి ప్లకార్డులు పడేశారు. రోడ్ షోలో టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్లు మాన్వి దేవేంద్రప్ప, మదిరే భాస్కర్ రెడ్డి, మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, మైనార్టీ నాయకులు సౌదీ రావుఫ్, అప్సర్ బాష, అల్తాఫ్ హుస్సేన్, ముజిబ్ హమ్మద్, భూపాల్ చౌదరి, బుద్ధారెడ్డి, ఉమాపతి నాయుడు, సిద్ధార్థ నాయుడు, మారుతి నాయుడు, తిమ్మప్ప, వెంకటేష్ పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ వినోద్ కుమార్, సిఐలు విక్రమ్ సింహ, చంద్రబాబు బందోబస్తు నిర్వహించారు.



ఆదోని రోడ్ షోలో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఎమ్మిగనూరులో చేనేతలతో మాట్లాడుతున్న చంద్రబాబు

గజమాలతో బాబుకు స్వాగతం

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలోని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోడ్ షో గురువారం అశేష జనవాహిని మధ్య సాగింది. ఆర్ట్స్ కళాశాల రోడ్డులోని అంబేద్కర్ నగర్ రాగానే టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ఏర్పాటు చేయించిన గజమాలతో రోడ్ షోకు స్వాగతం పలికారు. గజమాలను క్రేన్ సహాయంతో కాన్వాయిపై ఉన్న చంద్ర బాబు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుల నిలువెత్తు నిలిపి అభిమానం చాటుకున్నారు.



క్రేన్ సాయంతో బాబుకు నిలువెత్తు గజమాల వేస్తున్న నాయకులు

ప్రతి శనివారం హౌసింగ్ డే

- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజైన్ జైన్

ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్

ప్రతి శనివారం హౌసింగ్ డే నిర్వహించి ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఆదేశించారు. గురువారం సచివాలయం నుంచి ఆయన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల, మునిసిపల్ స్థాయిలో ప్రతి శనివారం హౌసింగ్ డేలో భాగంగా కనీసం రెండు లేఔట్లకు వెళ్లి, పురోగతిని పరిశీలించాలన్నారు. ఇందులో భాగంగా ఐదేళ్లలోపు చిన్న పిల్లలు, 10 -19 లోపు బాలికలు, గర్భవతుల్లో రక్త హీనత, పోషకాహార లోపం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రాధాన్యత కలిగిన పనుల పురోగతిని వారానికి ఒకసారి పోర్టల్‌లో అప్లోడ్ చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు అధికారులతో మాట్లాడుతూ ప్రతి శనివారం హౌసింగ్ డే కచ్చితంగా నిర్వహించి లేఅవుట్లను విజిట్ చేయాలని, మునిసిపల్ కమిషనర్, జడ్‌పి సిఇఒ హౌసింగ్ పిడిని ఆదేశించారు. పిల్లల్లో ఉన్న ఎదుగుదల లోపం పోషకాహార లోపం పై ఐసిడిఎస్ పిడి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జగనన్న గోరు ముద్ద అమలును జిల్లా అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు.కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నుంచి కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆదోనిలో జీన్స్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు

ఆదోని ప్రాంతంలో జీన్స్ క్లస్టర్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిభను తయారు చేసి పంపాలని సిసిఎల్ఏ అదనపు సెక్రటరీ జిల్లా కలెక్టర్లను కోరారు. అమరావతి నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ కోన శశిధర్, సిసిఎల్ఏ అదనపు కార్యదర్శి ఇంతియాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజిఎస్ ఉపాధి హామీ పథకంలో పనులలో భాగంగా గ్రామాల్లో లేబర్ సమిషనర్ సమీక్షించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన డిజిటల్ లైబ్రరీ, రైతు భరోసా కేంద్రాలు తదితర వాటిని నిర్దేశించిన గడువులోగా పురోగతి సాధించాలన్నారు.

నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి : మ్యూటేషన్ దరఖాస్తుల మీద ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని భూ పరిపాలనా శాఖ ముఖ్య కమిషనర్ జి.సాయి ప్రసాద్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 13 నోటిఫికేషన్‌కు సంబంధించి 66 గ్రామాలకు ఇచ్చామన్నారు. ఇంకా రెండు గ్రామాలు మిగిలాయని వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. స్టోన్ ప్లాంటేషన్‌కు సంబంధించి ఏడు గ్రామాల్లో పూర్తి చేశామన్నారు. మ్యుటేషన్స్ దరఖాస్తుల పరిష్కారించేందుకు కృషి చేస్తామని సిసిఎల్ఎకు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌తో పాటు డిఆర్ఒ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

22న కలెక్టరేట్ ఎదుట ధర్నా

- యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్‌కుమార్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉద్యోగులు,ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ 22న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి జిల్లా అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులు జె.ఎల్లప్ప, ఎస్.ఎం.జయరాజు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ దగ్గర ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఉద్యోగులు ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఎఫ్, ఎపిజిఎల్ఐ, డిఎ అరియర్స్, సరెండర్‌లీవులు, మెడికల్ రియంబర్‌మెంట్, రిటైర్డ్ ఉపాధ్యాయుల జిఐఎస్, ఎర్న్‌డ్‌లీవ్ ఎన్‌క్యాష్ మెంట్ తదితర ఆర్థిక సంబంధమైన బకాయిలు సుదీర్ఘకాలంగా పేరుకు పోయాయని తెలిపారు. పిఆర్‌సి చర్చల సందర్భంగా మార్చి 2022 నాటికి అన్ని బకాయిలను చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలో ఎలాంటి పురోగతి లేదన్నారు. జిల్లాలో రూ. 120 కోట్లు చెల్లించాల్సి ఉందని, పిఎఫ్ బకాయిలు గడిచిన ఎనిమిది నెలలుగా పెండింగులో ఉండగా అన్ని రకాల బకాయిలు సంవత్సరకాలం పైబడి ఉన్నాయన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించవలసిన డిఎ అరియర్స్‌కు ఇన్‌కంటాక్స్ చెల్లించాలన్నారు. ఉద్యోగుల ఆర్థిక బకాయిల చెల్లింపు సత్వరమే చేపట్టాలని కోరుతూ జరిగే ఈ పోరాటంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్, గౌరవాధ్యక్షుడు మారెప్ప, ఆర్థిక కార్యదర్శి జి.హేమంత్ కుమార్, జిల్లా కార్యదర్శులు నవీన్ పాటీ, మారెప్ప, ఇబ్రహీం నాయకులు ఎటి తిమ్మన్న, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎఒకు ధర్నా నోటీసు అంద జేస్తున్న యుటిఎఫ్ నేతలు

గడువులోపు సమాచారం ఇవ్వండి

- స.హ. చట్టం కమిషనర్ కాకర్ల చెన్నారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గడువులోపు అంటే 30 రోజుల్లో అడిగిన సమాచారం ఇవ్వాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ కాకర్ల చెన్నారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన కేసులుచ అప్పీల్ హియరింగ్ కార్యక్రమాన్ని స్థానిక మున్సిఫ్ కోర్టు, డిఎస్‌పి ఆఫీస్, జిల్లా పంచాయతీ, బిసి వెల్ఫేర్, ఆర్‌టిఒ కార్యాలయాల్లో అమలు చేస్తున్న సమాచార హక్కు చట్టానికి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న వారికి హియరింగ్ నోటీసులు ఇచ్చినా హాజరు కాకుంటే 8(1) (జి) కింద రిజెక్ట్ చేయండన్నారు. సమాచార హక్కు చట్టం కింద ఏ అప్లికేషన్ వచ్చినా 30 రోజుల గడువు లోపు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అప్పిలేట్ అధికారులను, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులను ఆదేశించారు. అప్లికేంట్స్ అడిగిన సమాచారం , పిఐఒ, అప్పిలేట్ అధికారులు ఇచ్చిన సమాచారం సరిగా ఉన్నాయా లేదా అని వెరిఫై చేశారు. కొంతమంది సమాచారాన్ని గడువు దాటిన తర్వాత పంపిస్తున్నారని అలా కాకుండా గడువు లోపు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 19 కేసులు హియరింగ్‌కు రాగా 15 కేసులు డిస్పోస్ చేశామని, ముఖ్యంగా కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్, సర్వ శిక్ష అభియాన్ , జిల్లా విద్యా శాఖ కార్యాలయానికి సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. సమాచార హక్కు చట్టానికి సంబంధించి ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయని, వచ్చిన దరఖాస్తులకు ఎన్ని రోజులలో సమాధానం ఇస్తూ రిజిస్టర్ పోస్ట్ చేస్తున్నారని ప్రశ్నించారు. రిజిస్టర్ పోస్ట్ అయితే పోస్టల్ రిసీప్ట్ కూడా డిస్పాచ్ రిజిస్టర్ లో ఎంట్రీ చేయండని అన్నారు. సమాచార హక్కు చట్టానికి సంబంధించిన దరఖాస్తులు రాగానే వెంటనే రిజిస్టర్‌లో ఎంట్రీ చేయాలని, ఏ శాఖకు సంబంధించిన వాళ్ళు వారి ఆన్‌లైన్ వెబ్‌సైట్ లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన 4(1)(బి) అప్లోడ్ చేశారా లేదా ఒకవేళ అప్లోడ్ చేయకపోతే అప్లోడ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



రిజిస్టర్లను పరిశీలిస్తున్న చెన్నారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పి.నిర్మల

ఇంటి పన్ను పై వడ్డీ మాఫీచేయాలి: సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నో ఆశలతో ప్రభుత్వాలు మారితే మాపై వేసిన భారాలు తగ్గుతాయని అత్యధిక మెజార్టీతో వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించి మూడేళ్లయినా కనీసం ఇంటి పన్ను పై వేసిన వడ్డీ కూడా మాఫీ చేయలేదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, కర్నూలు నగర కార్యదర్శి టి.రాముడు అన్నారు. గురువారం కర్నూలు కార్మిక కర్షక భవన్ న్యూ సిటీ నగర కమిటీ సమావేశం సిహెచ్.సాయిబాబా అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ వడ్డీ మాఫీ చేయకపోగా కోర్టు నోటీసులు ఇచ్చి లోకదాలత్ పేరుతో కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని అన్నారు. లోకదాలత్‌లో జడ్జితో పన్నులో రాయితీ ఇవ్వాలని ,లేదా కనీసం వడ్డీనైనా మాఫీ చేయమని ప్రజలు విన్నవించారు. జడ్జి ఇదినా చేతిలో లేదని ప్రభుత్వం వైపు అధికారుల వైపు చూపుతున్నారని అన్నారు. తక్షణమే ప్రజా ప్రతినిధులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వడ్డీ మాఫీ చేస్తూ జీవోను విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె. సుధాకరప్ప, ఆర్.నరసింహులు, జి.ధనలక్ష్మి పార్టీ నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హోమియో వైద్యులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-సి బెళగల్



మండలంలోని పోలకల్‌లో మదర్ ఆసుపత్రిలో భాగమైన హోమియో వైద్యులుగా హుస్సేన్‌బీబీ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఉన్నత వైద్య విద్య అనంతరం ఇక్కడి ఆసుపత్రిలో చేరడం అనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. అలాగే రోగులకు దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసేందుకు పాటుపడతానని తెలిపారు.

మల్టీ పర్పస్ గోదాం కొరకు స్థలపరిశీలన

ప్రజాశక్తి- సి బెళగల్

ముడుమాలలో మల్టీపర్పస్ గోదాం కొరకు తహసీల్దార్ శివశంకర్ నాయక్ గురువారం స్థలం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మండలంలో అన్నీ గ్రామాల్లో ఈ స్థల పరిశీలన ప్రక్రియ పూర్తయిందని తహసీల్దార్ అన్నారు. ప్రభుత్వం ఈ మల్టీపర్పస్ గోడౌన్‌లు ప్రజలకు, రైతులకు ఉపయోగకరం చేస్తున్నాయని పేర్కొన్నారు.

ఎస్‌సి కమ్యూనిటీ హాలుకు నిధులు మంజూరు

ప్రజాశక్తి-తుగ్గలి



మండలం పరిధిలోని రామలింగపల్లె ఎస్‌సి కాలనీలో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి రూ.25 లక్షల నిధులు మంజూరైనట్లు పెరవలి రంగనాథ స్వామి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఛైర్మన్, రామ లింగయ్య పల్లె వైసిపి నాయకులు రంగనాథ్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్‌సి కాలనీలో దళితులు కమ్యూనిటీ భవనం లేక శుభకార్యాలకు చాలా ఇబ్బంది పడుతున్నారని, గడపగడపకు వచ్చిన పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి దళితులకు ఇచ్చిన మాట ప్రకారం రు.25 లక్షలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. పత్తికొండ ఎమ్మెల్యేను అడిగిన మరుక్షణమే దళిత కాలనీలో కమ్యూనిటీ భవనం నిధులు మంజూరు చేయించడం హర్షించదగ్గ విషయమన్నారు.

బుధవార్ పేట సమస్యలు పరిష్కరించండి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని బుధవార్ పేట 15వ వార్డులో సమస్యలను పరిష్కరిం చాలని సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యుడు కె. రామకృష్ణ, నగర కమిటీ సభ్యులు ఆర్.కృష్ణ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ ముఖ ద్వారం రెండో సందులో తాగడానికి మంచినీళ్ల కుళాయిలు లేవు సందులోని ప్రజలు నీళ్లు తెచ్చుకోవడానికి పక్క సందులోకి పోవాల్సి వస్తుందన్నారు. ఉన్న పబ్లిక్ కుళాయిలను తీసేసిన మున్సిపల్ అధికారులు అమృత పథకం కలెక్షన్లు కొందరికి మాత్రమే ఇచ్చారన్నారు. దాదాపుగా ఆ సందులో వందకు పైగా కుటుంబాలు నీళ్ల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిసి రోడ్లు సరిగ్గా లేనందువలన నీళ్లు రోడ్లపై ఆగి ఆ సందు ప్రజలు జారీ కిందపడి చేతులు విరగొట్టుకున్న పరిస్థితి ఉందన్నారు. కాలువలు కూడా సరిగ్గా లేవన్నారు. కాలువలు నిండిపోయి తీయకపోవడం వలన మురుగునీరు ఇండ్ల ముందుకు వచ్చే పరిస్థితి ఉంది. మున్సిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వాలు ఎమ్మెల్యేలు మారుతున్నారు తప్ప మంచినీటి సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. ఇప్పటికైనా 15వ వార్డు మంచినీటి పైపులైన్ సిసి రోడ్లు మురుగు కాలువలు నిర్మించాలని సచివాలయం అడ్మిన్ కె.సురేంద్రకు వినతి పత్రం ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం కె.నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపాడు గ్రామంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉన్నూరమ్మ(40) మృతిచెందారు. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం...గూడూరుకు చెందిన తెలుగు మౌనిక ఆమె భర్త పరుశరాముడు మధ్య గొడవ జరిగి పరశురాముడు బయటికి వెళ్లిపోయాడు. తిరిగి ఇంటికి వచ్చేసరికి మౌనిక పొలానికి తెచ్చుకున్న పురుగు మందు తాగింది. భర్త పరశురాముడు గమనించి హుటాహుటిన బందువు ఇంటిపక్కన నివాసం ఉన్న ఉన్నూరమ్మను పిలిచారు. బైక్ మీద కర్నూలుకు ప్రభుత్వ జనరల్ ఆస్పిటల్‌కు మౌనికను తీసుకెళ్తుండగా పెద్దపాడు గ్రామ సమీపంలో రాగానే ఆదోనికి చెందిన ఆర్‌టిసి బస్సు వెనుక భాగం నుంచి బైక్ ను ఢీకొంది. దీంతో ఉన్నూరమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. భార్యాభర్తలకు కాళ్లు చేతులు విరిగిపోయాయి. అక్కడ ఉన్న పెద్దపాడు గ్రామస్తులు 108 ద్వారా కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారని కె. నాగలాపురం ఎస్ఐ సోమల నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

వాలింటీరు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

కర్నూలు అగ్రికల్చర్: జిల్లాలో ఖాళీగా ఉన్న వార్డు ,వాలింటీర్ల పోస్టులకు దరఖాస్తు స్వీకరించనున్నట్లు జెడ్‌పి సిఇఒ నాసరరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 113 గ్రామ వాలింటర్లు,123 వార్డు వాలంటీర్ల పోస్టులకు జిల్లా కలెక్టర్ కొటేశ్వరావు నోటిఫికేషన్ ఇవ్వనున్నారని ఈ నెల 19నుండి22 వరకు దరఖాస్తుల స్వీకరణ, 23న పరిశీలన, 24 మౌఖిక పరీక్ష, 26న శిక్షణ ఉంటుందన్నారు. డిసెంబర్ 1 న విధుల్లో చేరుతారన్నారు.

అంగన్వాడి కేంద్రానికి ఎంపిపి శంకుస్థాపన

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో 4వ అంగన్వాడి కేంద్రానికి కర్నూలు ఎంపిపి దంపతులు డి.వెంకటేశ్వరమ్మ, డి.వాసు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదలకు పౌష్టికాహారాన్ని అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కేంద్రాల ద్వారా బాలింతలకు గర్భవతులకు నవజాతశిశువులకు బలవర్ధక ఆహారాన్ని అందిస్తామని అంతేకాకుండా ఫ్రీ ప్రైమరీ విద్యను బోధించేందుకు అవసరమైన అన్ని వసతులతో కూడిన అంగన్వాడి కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి పేదవాడికి ఉత్తమ ఆహారం విద్య అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమన్నారు. గ్రామంలో ఇది వరకే 3 అంగన్వాడి కేంద్రాలను నిర్మించామని ప్రస్తుతం నాలుగో అంగన్వాడీ కేంద్రాన్ని నాడు నేడు పనుల ద్వారా సరికొత్త హంగులతో ఈ కేంద్రాన్ని రూ.16 లక్షల నిధులతో నిర్మాణ పనులను చేపట్టామని అన్నారు. పనుల అభివృద్ధి కార్య క్రమాలకు చేయూత అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే సుధాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి విద్యాసాగర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి పంచాయతీ సెక్రెటరీ గురుస్వామి విఆర్ఒ నాయుడు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, వార్డు మెంబర్లు సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్ సుధాకర్ పాల్గొన్నారు.



అంగన్ వాడీ పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపిపి దంపతులు



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ.హాఫీజ్‌ఖాన్ అన్నారు. గురువారం కర్నూలు నగరంలోని బి.క్యాంపు, ఆరోరా నగర్ నందు గల 57వ సచివాలయం పరిధిలో ఆయన ఆధ్వర్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించారు. వీధుల్లో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలతోపాటు, కొన్నిచోట్ల కరెంటు తీగలవల్ల ఇబ్బందులను ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. సంబంధిత అధికారులను వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని మునుపటి ఏ ప్రభుత్వాలు చేయని విధంగా సంక్షేమ పథకాలు ఇంటి దగ్గరికే వస్తున్నాయని, ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. స్థానిక వార్డు నాయకులు అక్బర్‌వలి, బాజీద్, జమీల, షఫీ, అపర్ణబాయి, మొహమ్మద్, రెహ్మాన్, శివ, రాజు, హనీఫ్, వినోద్, తేజ, హాఫీజా, పద్మ, నిర్మల, మద్దిలేటి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సరస్వతీ దేవి ఆలయం ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కురుకుంద ధనుంజయుడు జ్ఞాపకార్థం సరస్వతి దేవి ఆలయాన్ని నిర్మించారు. కురుకుంద ధనుంజయుడు మూడవ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం పాఠశాలలో నిర్మించిన సరస్వతి దేవి ఆలయాన్ని గ్రామ పెద్దలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యా యులకు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కె.పెద్దఈశ్వరయ్య, కె.నారాయణ, వి.పెద్ద వెంకటేశ్వర్లు, గోపాల్, కె.రాజు, బి.శ్రీరాములు, బి.వెంకటేష్, కె.చంద్రశేఖర్, లక్ష్మన్న, సాములు, కురుకుంద ధనుంజయని కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



సరస్వతి దేవి ఆలయాన్ని ప్రారంభిస్తున్న స్థానికులు

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

- వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

ప్రతి గ్రామంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని లింగాలదిన్నె గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయో, ప్రజలకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దళిత కాలనీలో వాలంటీరు సరిగా విధులు నిర్వహించకపోవడంతో అర్హులైన అనేక మంది ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గ్రామంలో విద్యుత్ స్తంభాల సమస్య ఉందని తెలపడంతో విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. తాగునీటి సమస్య ఉందని, డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా లేదని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీఇచ్చారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే తనకు ఫోన్ ద్వారా తెలపాలని బాలనాగిరెడ్డి ప్రజలను కోరారు. మండల నాయకులు అత్రి గౌడ్, ఏకం రెడ్డి, దేశాయి ప్రహ్లాదాచారి, చెన్నప్ప, బసవ ప్రభు, వీరభద్ర గౌడ్, వెంకన్న గౌడ్, లక్ష్మి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, నారాయణ, పాండు రంగారెడ్డి, శేషారావు పాల్గొన్నారు.

రానున్నది టిడిపి ప్రభుత్వం

- శ్రీరాఘవేంద్ర స్వామి సన్నిధిలో మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రానున్నదని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టడం ఖాయమని మాజీ మంత్రి, టిడిపి రాయలసీమ ఇన్‌ఛార్జీ అమర్‌నాథ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు శ్రీమఠం ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారి శ్రీపతి ఆచార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి సోదరులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డిని పూజారులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని తెలిపారు. రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని జోష్యం చెప్పారు. టిడిపి మండల సీనియర్ నాయకులు బూదురు మల్లికార్జున రెడ్డి, విజయ రామిరెడ్డి, మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, వట్టెప్పగారి నరసింహులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న తహశీల్దార్

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని చిలుకలడోన గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి తహశీల్దార్ దేవా చంద్రశేఖర్ మానవత్వం చాటుకున్నారు. గురువారం మండలంలోని కల్లుదేవకుంట గ్రామానికి చెందిన కురువ నాగన్న కుమారుడు కూరువ రవి తన గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై ఎమ్మిగూరుకు కళాశాలకు బయల్దేరారు. చిలుకలడోన గ్రామ సమీపంలో కుక్క అకస్మాత్తుగా అడ్డం రావడంతో తప్పించబోయి అదుపు తప్పి కింద పడిపోవడంతో గాయపడ్డారు. ఎమ్మిగనూరు నుంచి విధుల నిమిత్తం మంత్రాలయం వైపు వస్తున్న మంత్రాలయం తహశీల్దార్ దేవా చంద్రశేఖర్ తన కారు నుంచి దిగొచ్చి సంఘటనను చూశారు. ఆయన వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేసి అంబులెన్స్ రప్పించి వైద్య కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

22న ఉపాధ్యాయ సమస్యలపై ధర్నా

- విజయవంతం చేయండి : యుటిఎఫ్

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఉపాధ్యాయ సమస్యలపై ఈనెల 22న కలెక్టరేట్ ఎదురుగా జరిగే ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహులు, సీనియర్ నాయకులు రాఘవేంద్ర కోరారు. గురువారం గోనెగండ్లలోని విద్యా వనరుల కేంద్రం వద్ద కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉపాధ్యాయులకు పిఎఫ్, ఎపిజిఎల్ఐ, డిఎ అరియర్స్, సరెండర్ లీవ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్డ్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్, ఎర్న్‌డ్ లీవ్, ఎన్‌క్యాష్‌మెంట్ లీవ్ తదితర సమస్యలను పరిష్కరిస్తామని హామీఇచ్చిన ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి ఆర్థిక చెల్లింపులూ చేయలేదని తెలిపారు. యుటిఎఫ్ నాయకులు స్వర్ణ మంజరి, రామన్, జిక్రియా, దుబ్బన్న, విజయ్ కుమార్, వెంకటరమణ, బతకన్న పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

టిడిపిలో ఆగని వర్గపోరు...

- బాబు పర్యటనకు పోటాపోటీగా జన సమీకరణ...
- ఆస్పరిలో గౌడ్ వర్గీయుల కారుపై గౌడ్ ఫొటో, జెండాలను పీకేసిన కోట్ల గ్రూపు

ప్రజాశక్తి-ఆలూరు

టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనలో టిడిపి ఆలూరు నియోజకవర్గ నేతల అంతర్గత పోరు మరోసారి బయటపడింది. చంద్రబాబు రాకతో వర్గపోరు ఆగిపోతుందన్న ఆశలు ఆడియాశలయ్యాయి. ఆలూరు టిడిపిలో ప్రధానంగా టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జీ వీరభద్రగౌడ్‌తో పాటు మాజీ కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ వైకుంఠం శ్రీరాములు తనయులు వైకుంఠం మల్లికార్జున చౌదరి, శివప్రసాద్ టికెట్ ఆశిస్తున్నారు. వారితో పాటు అవకాశమిస్తే తాను కూడా పోటీలో ఉంటానని మాజీ సమితి అధ్యక్షులు కప్పట్రాల వెంకటప్పనాయుడు కుమార్తె కప్పట్రాల బొజ్జమ్మ పోటీ పడుతున్నారు. చంద్రబాబు పర్యటనలో మాత్రం వీరభద్రగౌడ్‌తో పాటు వైకుంఠం శివప్రసాద్ జన సమీకరణ చేసేందుకు పోటీపడ్డారు. వీరభద్ర గౌడ్ దాదాపు 50 వాహనాల్లో చంద్రబాబు పర్యటనలో పాల్గొన్నారు. వైకుంఠం శివప్రసాద్ గురువారం దాదాపు 40కి పైగా వాహనాలతో ఆదోని పర్యటనకు వచ్చారు.

గౌడ్ గ్రూపు కారుపై జెండాలు పీకేసిన కోట్ల గ్రూపు

టిడిపి అధినేత చంద్రబాబు బుధవారం రాత్రి ఆస్పరి గ్రామానికి చేరుకుంటున్న సమయంలో ఆస్పరి చౌరస్తాకు చేరుకున్న వీరభద్రగౌడ్ గ్రూపు వాహనాలపై ఉన్న గౌడ్ బొమ్మతో ఉన్న జెండాలను కోట్ల గ్రూపు పీకేసి రాద్ధాంతం చేశారు. వాహనాలపై ఉన్న స్టిక్కర్లను తొలగించారు. గౌడ్ గ్రూపు ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది.



ఆస్పరి సభలో పాల్గొన్న కోట్ల సుజాతమ్మ

వర్గపోరు ఆగకపోతే మరోసారి ఓటమి తప్పదు

ఆలూరు నియోజకవర్గంలో టిడిపి నేతల మధ్య ఉన్న వర్గపోరును ఆపకపోతే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చంద్రబాబు జిల్లా పర్యటనలో భాగంగా ఆలూరు టిడిపి నేతలతో సమావేశమై వర్గ పోరుకు చెక్ పెడతారని పార్టీ కార్యకర్తలు ఎంతో ఆశగా ఎదురు చూశారు. ఆ విధమైన చర్యలు తీసుకోకపోవడంతో నిరాశకు గురయ్యారు. ఆస్పరిలో టిడిపి నేత చంద్రబాబు మాట్లాడుతూ... కోట్ల సుజాతమ్మకు టికెట్ ఇస్తామని పరోక్షంగా చెప్పిన మాటలు టికెట్ ఆశిస్తున్నా నేతలకు పుండు మీద కారం చల్లినట్లయింది. టిడిపి అంతర్గత పోరు వల్ల 1999 నుంచి 2019 ఎన్నికల వరకు ఆలూరు అసెంబ్లీని టిడిపి కోల్పోవాల్సి వస్తోంది. ఈ విషయం అధిష్టానానికి తెలిసినా దిద్దుబాటు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని పలువురు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికైనా టిడిపి అధిష్టానం వర్గపోరును నిలువరించేందుకు దిద్దుబాటు చర్యలు తీసుకుంటుందో లేదో వేచి చూడాలి.



జెండాను పీకేస్తున్న కోట్ల గ్రూపు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి భర్త లుమాంబ

బాబు విమర్శలు అవాస్తవాలు

- ఎంపిపి భర్త లుమాంబ

ప్రజాశక్తి - దేవనకొండ

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం రోడ్ షోలో భాగంగా దేవనకొండలో రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంపై చేసిన ఆరోపణలు, విమర్శల్లో వాస్తవాలు లేవని ఎంపిపి భర్తలు లుమాంబ, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, జడ్‌పిటిసి కిట్టు పేర్కొన్నారు. గురువారం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆలూరు నియోజకవర్గంలో గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి గ్రామాల్లో ఘర్షణలు, ఫ్యాక్షన్ గొడవలు తలెత్తనివ్వకుండా ప్రజల ప్రశాంత జీవనం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. అలాంటి వ్యక్తి ఆసాంఘిక కార్యకలాపాలు ప్రోత్సహిస్తున్నారని విమర్శించడం తగదన్నారు. మూడు రాజధానుల పేరిట రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలు కోరుతుంటే రాష్ట్రాన్ని ముక్కలుగా చేస్తున్నారని, అమరావతి రాజధాని ఉండాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. వైసిపి నాయకులు కందనాతి రంగన్న, మద్దిలేటి, లక్ష్మీనారాయణ, రాముడు, ఆటో మల్లి, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు 594 దరఖాస్తులు : సీనియర్ అసిస్టెంట్

ప్రజాశక్తి - చిప్పగిరి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం డిగ్రీ పూర్తి చేసిన యువత నుంచి 594 దరఖాస్తులు వచ్చాయని సీనియర్ అసిస్టెంట్ మధుస్వామి తెలిపారు. గురువారం ఆయన తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలో ఈనెల 7 నాటికి 594 మంది ఓటు నమోదు చేసుకున్నారని తెలిపారు. వాటిలో ఆన్‌లైన్ ద్వారా 556 అప్లికేషన్లు, ఆఫ్‌లైన్ ద్వారా 38 అప్లికేషన్లు వచ్చినట్లు చెప్పారు. ఆన్‌లైన్ నమోదు చేసిన వాటిలో 413 అప్లికేషన్లను పరిశీలించి ఆమోదించినట్లు తెలిపారు. 141 అప్లికేషన్లను రిజెక్ట్ చేసినట్లు, 2 ఇతర జిల్లాలకు చెందినవిగా గుర్తించినట్లు వివరించారు. ఆన్‌లైన్ ద్వారా చేసుకున్న 38 అప్లికేషన్లను ఆమోదించామని చెప్పారు. వాటిలో 46 అప్లికేషన్లు రీవెరిఫికేషన్‌కు వచ్చినట్లు తెలిపారు.

బాబు పర్యటనకు భారీగా తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి - నందవరం

ఎమ్మిగనూరులో జరిగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనకు మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు గురువారం భారీ ఎత్తున తరలి వెళ్లారు. ప్రతి గ్రామం నుంచి బైకులు, ఆటోలు, టాటా ఏస్‌ల ద్వారా భారీగా వెళ్లారు. గ్రామాల నాయకులు చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి తెలపడంతో తెలుగు తమ్ముళ్లు భారీగా కదిలి వచ్చారు. పూలచింత గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు బండే గురు స్వామి జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. అలాగే ఆయా గ్రామాల్లో 100కు మించకుండా బైకులతో ర్యాలీ నిర్వహించారు. టిడిపి నాయకులు షరీఫ్ పాల్గొన్నారు.

టిడిపి నాయకులను తోసేసిన పోలీసులు

ప్రజాశక్తి - ఆదోని

చంద్రబాబు పర్యటనలో ఆయనను కలిసేందుకు వచ్చిన సందర్శకులు ఇబ్బందులు పడ్డారు. పలు సమస్యలపై అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన వారిని పోలీసులు తోసేయడంతో కొందరు అసహనానికి గురయ్యారు. ఆదోని పట్టణంలోని చేకూరి ఫంక్షన్ హాలులో చంద్రబాబు బుధవారం బస చేశారు. ఆయన కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంట్‌లోకి ప్రముఖులను మాత్రమే అనుమతిచ్చారు. ద్వితీయ శ్రేణి నాయకులకు అనుమతి ఇవ్వకపోవడంతో లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. గేటు వద్ద త్రీటౌన్ సిఐ చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసులు పలువురిని తోసేశారు. దీంతో గందరగోళం నెలకొంది.



బాబు బస చేసిన చోట తోసేస్తున్న పోలీసులు

శిథిలావస్థలో భవనాలు

- పశువైద్య భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి
- బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పెద్దహరివాణం, సంతేకుడ్లూరు తదితర గ్రామాల్లో పశువైద్య భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. అక్కడి ఉద్యోగులు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో పశువైద్య భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో భవనంలో పాములు, తేళ్లు, విషపురుగులు చేరుకుంటున్నాయి. కార్యాలయంలో పశువైద్యానికి సంబంధించిన మందులు తీసుకురావాలంటేనే భయమేస్తుందని సిబ్బంది పేర్కొంటున్నారు.

మూగజీవాలకు వైద్యం అందించే పశువైద్య భవనాలు కొన్నేళ్లుగా కనీసం మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదు. భవనాలు పూర్తిగా పెచ్చులూడి పోయాయి. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. దీనివల్ల మూగజీవాలకు సరైన వైద్యం అందడం లేదని వివిధ గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ముద్దచర్మ వ్యాధిపై గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. భవనాలు ఇలా ఉంటే వైద్యం ఎలా చేయాలని సిబ్బంది సమాధానం చెబుతున్నారని గ్రామస్తులు తెలిపారు.

అందుబాటులో ఉండని పశు వైద్యులు

ఆదోని మండలంలో 44 గ్రామాలకు గాను 37 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. అందులో ఐదుగురు పశు వైద్యులు, ఆరుగురు యానిమల్ హస్బండ్రీలు, తొమ్మిది మంది గోపాలమిత్రలు విధులు నిర్వహిస్తున్నారు. ఒక్కొక్కరు ఐదు నుంచి ఎనిమిది గ్రామాల్లో విధులు నిర్వహించాల్సి ఉంది. పశువైద్యులు ఎప్పుడు ఏ గ్రామంలో ఉంటారో తెలియని పరిస్థితి నెలకొందని వివిధ గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ముద్దచర్మ వ్యాధితో ఇబ్బంది పడుతున్న మూగజీవాలకు వైద్యం అందని పరిస్థితి నెలకొంది.



శిథిలావస్థలో ఉన్న పశువైద్య భవనం

ప్రతిపాదనలు పంపాం

- పశు వైద్య ఉపసంచాలకులు డాక్టర్ రమణ

శిథిలావస్థలో ఉన్న భవనాలకు, మరికొన్ని భవనాలకు మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే మరమ్మతులు చేపడతాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాడు-నేడు కింద ఈ భవనాలకు మరమ్మతులు చేపడుతున్నట్లు సమాచారం.

కురువలకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలి : మాని దేవేంద్రప్ప

ప్రజాశక్తి - ఆదోని



వచ్చే ఎన్నికల్లో కురువలకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని టిడిపి జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు, కురువ సంఘం జిల్లా అధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప తెలిపారు. గురువారం ఆదోనిలో 'బాదుడే... బాదుడు..'లో భాగంగా చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కురువలకు ఒక ఎంపీ, రెండు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. ఆదోని, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో ఎక్కడ టిక్కెట్ ఇచ్చినా కురువలు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బీసీలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ టిడిపి అని, కచ్చితంగా టికెట్ ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, ఆలూరు జయరాములు, కార్పొరేటర్ పరమేష్, బీసీ విద్యార్థి నాయకులు రామకృష్ణ, మాజీ సర్పంచి కారుమంచప్ప, వెంకట్, సాధికారిక రాష్ట్ర కమిటీ సభ్యులు భాను ప్రకాష్, వీరేష్, నాగరాజు, గంగ రావు, మల్లికార్జున, రఘు పాల్గొన్నారు.

'బోగస్ ఓట్లను అరికట్టండి'

ఆదోనిరూరల్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బోగస్ ఓట్లను అరికట్టాలని ఎస్‌టియు నాయకులు నాగరాజు, నరసింహులు, వీరచంద్ర యాదవ్ కోరారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటలక్ష్మీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదోనిలోని ప్రయివేట్ యాజమాన్య పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై విచారణ చేపట్టాలని కోరారు. రామప్ప, సుంకన్న, గోపాల్ పాల్గొన్నారు.

నేడు చెకుముకి టాలెంట్ టెస్ట్

ఎమ్మిగనూరు రూరల్ : జనవిజ్ఞాన వేదిక సైన్స్ సంబరాల్లో భాగంగా శుక్రవారం ఆయా మండలాల్లో 'చెకుముకి టాలెంట్ టెస్ట్' నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా అధ్యక్షులు శంకరయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడారు. మండల స్థాయి టెస్ట్‌లో ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు పోటీ పడతారని తెలిపారు. మండల స్థాయి విజేతలు జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు అర్హత సాధిస్తారని చెప్పారు. సైన్స్ ఉపాధ్యాయులు, సైన్స్ ప్రేమికులు విజయవంతం చేయాలని కోరారు.

'అబోడే' కార్మికులకు కనీస వేతనమివ్వాలి

- సిఐటియు డివిజన్ అధ్యక్షులు జయరాజు

ప్రజాశక్తి - మంత్రాలయం

అబోడే హోటల్‌లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు డివిజన్ అధ్యక్షులు హెచ్.జయరాజు కోరారు. గురువారం స్థానిక అబోడే హోటల్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హోటల్‌లో క్లీనింగ్ సెక్షన్, సెక్యూరిటీ గార్డు, ప్లంబర్, ఎలక్ట్రిషియన్లుగా పని చేస్తున్న సుమారు 50 మంది నాలుగేళ్ల నుంచి చాలీచాలని జీతాలతో కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. నాటి నుంచి కనీస వేతనం చట్ట ప్రకారం జీతాలు పెంచాలని అడిగితే అబోడే హోటల్ యాజమాన్యం బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అబోడే హోటల్ నెలసరి ఆదాయం రూ.50 లక్షలకు పైగా వస్తున్నా కార్మికులకు జీతాలు పెంచకుండా కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. అబోడే హోటల్‌లో పని చేసే ప్రతి కార్మికునికీ కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ, బీమా సౌకర్యం కల్పించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులందరినీ ఏకం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అబోడే హోటల్ కార్మికులు, సిఐటియు నాయకులు ప్రాణేష్, భీమా పాల్గొన్నారు.

వేరుశనగ విత్తనశుద్ధి తప్పనిసరి

- ఎఒ సురేష్‌బాబు

ప్రజాశక్తి - దేవనకొండ

రబీ సీజన్‌లో హంద్రీనీవా కాలువ కింద సాగు చేస్తున్న వేరుశనగ పంటకు విత్తనం వేసే సమయంలో తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని ఎఒ సురేష్ బాబు రైతులకు సూచించారు. గురువారం మండలంలోని కరివేముల గ్రామంలో పొలంబడి నిర్వహించారు. ఈ సందర్భంగా వేరుశనగ రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రైతులు పాటించాల్సిన విత్తన శుద్ధి, యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ విస్తరణాధికారులు రంగన్న, యోగి, జయరాం పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో మేధోశక్తి పెంపు

- జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర

ప్రజాశక్తి - ఆస్పరి

నేటి యువత గ్రంథాలయాలకు వెళ్లి మేధోశక్తిని పెంచుకోవాలని జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, జడ్‌పిటిసి దొరబాబు తెలిపారు. గురువారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వారోత్సవాలు మూడోరోజు తెలుగు కవులు గుర్రం జాషువా, ధూర్జటి, గిడుగురామ్మూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గతంలో గ్రంథాలయాల్లో న్యూస్ పేపర్లు, మ్యాగజైన్స్, కథలు, నవలలు, చరిత్ర పుస్తకాలు చదివేందుకు యువకులు వచ్చేవారని తెలిపారు. ఇప్పుడు మొబైల్స్ వచ్చాక గ్రంథాలయాలకు వచ్చే వారి సంఖ్య తగ్గిందన్నారు. ప్రభుత్వం వెల్లడించే వివిధ నోటిఫికేషన్స్‌లో ఉద్యోగం సాధించేలా అభ్యర్థులను సిద్ధం చేసే వేదికలుగా గ్రంథాలయలు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ ఛైర్మన్ కేశవరెడ్డి, వైసిపి నాయకులు తిమ్మప్ప, ప్రకాష్, మైనారిటీ నాయకులు గఫూర్, ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి మూర్తి, ఉపాధ్యాయులు తిమ్మప్ప పాల్గొన్నారు. **పెద్దకడబూరు**లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా లైబ్రేరియన్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తకాలను చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. తద్వారా విజ్ఞానం పెంపొందించుకోవచ్చని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు రూరల్**లో కవి సమ్మేళనాలు, రచయితల సందేశాలు నిర్వహించారు. టిఎంసి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రంథాలయ ఇన్‌ఛార్జీ ఎన్.హరికృష్ణ ఆధ్వర్యంలో గద్వాల సోమన్న రచించిన పుస్తకాలను ఎమ్మిగనూరులో మాచాని సోమప్ప ఉన్నత బాలికల పాఠశాల పిల్లలచే చదివించి, కవులు రచించిన పుస్తకాలను అందజేశారు. మాచాని సోమప్ప బాలిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విజయ లలిత, గాయత్రి పాల్గొన్నారు.



గుర్రం జాషువా, ధూర్జటి, గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A. NO. 848/2022 in O.S. No. 836 /2022

C.చిన్న చిన్నయ్య వగైరా. ...వాదులు/అర్జీదారులు

-Vs-

పింజరి. రంజాన్ వగైరా. ...ప్రతివాదులు / రెస్పాండెంట్లు

1,2,3 ప్రతివాదులు /రెస్పాండెంట్లకు నోటీసులు (ఆర్డర్ 39 రూలు 1 & 2 C.P.C ప్రకారం)

1. పింజరి. రంజాన్ తండ్రి లేట్ నడిపి. పెద్దయ్య,
2. పింజరి. సిద్దయ్య తండ్రి లేట్ పింజరి పెద్దయ్య,
3. పింజరి. అమీన్ తండ్రి లేట్ హుస్సేనప్ప,

అందరు పులకుర్తి గ్రామం, కోడుమూరు (మం), కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో వాది ప్రతివాదుల పైన ప్లెయింట్ షెడ్యూలు దాఖళ ఆస్తిలో ప్రర్మినెంట్ ఇన్‌జన్‌క్షన్ ఉత్తర్వు కోరి దావా దాఖలు చేస్తు. ఇందులో ఇంటిరిమ్ ఇన్‌జన్‌క్షన్ ఉత్తర్వు కోరి అర్జీ దాఖలు చేసినారు. ఇందులో 1,2,3 రెస్పాండెంట్లు అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 16-12-2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు:
కర్నూలు జిల్లా సబ్ - రిజిస్ట్రేషన్ జిల్లా, కోడుమూరు (మం) పులకుర్తి గ్రామ పంచాయితి లోని పులకుర్తి గ్రామం సర్వే నెం.143, యక. 3.475 సెంట్లు.
తూర్పు. ప్రతివాదుల భూమి, పడమర.మక్బుల్ బాషా భూమి
ఉత్తరం. క్రిష్ణా భీముడు మరియు లక్ష్మణ్ణ భూమి, దక్షిణం. చాంద్ భాషా, గూడుసాబ్ మరియు మక్బుల్ భాషా భూమి.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 16-12-2022

C. **లోకేశ్వరయ్య,**
C. **శాంతమూర్తి**
C. **పవన్ కుమార్,**
వాది పరం న్యాయవాదులు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S. No. 836 /2022

C. చిన్న చిన్నయ్య వగైరా. ...వాదులు

-Vs-

పింజరి. రంజాన్ వగైరా. ...ప్రతివాదులు

1,2,3 ప్రతివాదులకు దావా సమన్లు

1. పింజరి. రంజాన్ తండ్రి లేట్ నడిపి. పెద్దయ్య,
2. పింజరి. సిద్దయ్య తండ్రి లేట్ పింజరి పెద్దయ్య,
3. పింజరి. అమీన్ తండ్రి లేట్ హుస్సేనప్ప,

అందరు పులకుర్తి గ్రామం, కోడుమూరు (మం), కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో వాదులు ప్రతివాదుల పైన దావా షెడ్యూలు దాఖళ ఆస్తిలో ప్రతివాదులు గానీ వారి తరపున మనుషులు గానీ ప్రవేశించకుండా పర్మినెంట్ ఇన్‌జన్‌క్షన్ ఉత్తరర్వు కోరుతూ వాది యొక్క స్వాదీనాన్ని భంగపరచకుండా మరియు దావా ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినారు. ఇందులో 1,2,3 ప్రతివాదులైన అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 16-12-2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు:
కర్నూలు జిల్లా సబ్ - రిజిస్ట్రేషన్ జిల్లా, కోడుమూరు (మం) పులకుర్తి గ్రామ పంచాయితి లోని పులకుర్తి గ్రామం సర్వే నెం.143, యక. 3.475 సెంట్లు.
తూర్పు. ప్రతివాదుల భూమి, పడమర.మక్బుల్ బాషా భూమి
ఉత్తరం. క్రిష్ణా భీముడు మరియు లక్ష్మణ్ణ భూమి, దక్షిణం. చాంద్ భాషా, గూడుసాబ్ మరియు మక్బుల్ భాషా భూమి.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 16-12-2022

C. **లోకేశ్వరయ్య,**
C. **శాంతమూర్తి**
C. **పవన్ కుమార్,**
వాది పరం న్యాయవాదులు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S. No. 371/2021

ఆవుల వెంకట నారాయణ. ...వాది

-Vs-

ఆవుల సుబ్బరాయుడు. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమను

ఆవుల సుబ్బరాయుడు తండ్రి ఆవుల గరటయ్య, విశ్రాంతి ప్రభుత్వ ఉద్యోగి, ఇంటి నెం. 28/851-A5, విశ్వనగర్, నంద్యాల, కర్నూలు జిల్లా.

వాది తనకు రావలసిన ప్రాంసరి నోటు పైకమును రాబట్టుకొనుటకు. పై దావాను దాఖలు చేసియున్నాడు. అట్టి దావా నీ యొక్క హాజరు కొరకై 1-12-2022 వ తేది నాటికి వాయిదా వేయబడి వున్నది. కావున పై దావాయందు మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 1-12-2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందు మూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 1-12-2022

B.V. **రవి కాంత రాజు,**
వాది పరం న్యాయవాది, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S. NO. 489/2018

K. రాధమ్మ. ...వాది

-Vs-

S. శ్యామరాజు వగైరా. ...ప్రతివాదులు

2 నుండి 4 ప్రతివాదులకు దావా సమన్లు

2. శ్రీమతి. S.మేరి భర్త లేట్ S. శ్యామరాజు
3. S. ఐశ్వర్య తండ్రి లేట్ S. శ్యామరాజు
4. S. స్వప్న తండ్రి లేట్ S. శ్యామరాజు

అందరు బుధవార పేట, చెట్టుకింది బడి దగ్గర మాసుమ్ వలీ దర్గా ఎదురుగా, కర్నూలు.

పై నంబరు దావాలో వాది ప్రతివాదుల నుండి దావా మొత్తము రూ. 83,986/- లు, ఇందుపైన ముందు వడ్డీ కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినది. ఇందులో 2 నుండి 4 ప్రతివాదులైన అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 29-11-2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

B.**చంద్రుడు,**

వాయిదా తేది : 29-11-2022

M.C. **మద్దిలేటి,**
వాది పరం న్యాయవాదులు, కర్నూలు.

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ సిటి యూనియన్ ఫైనాన్స్ వారు Bobbala Geetha S/O Bobbala Shiva Prasad వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించెను. కావున ఇట్టి ఆస్తిపై ఎవరి కైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడ ల 15-11-2022 నుండి 22-11-2022 వరకు మా ఆఫీసు నందుగాని లేదా మా క్లైయింట్ ఆఫీసు నం దుగాని తెలియజేయగలరు.

ఆస్తి యొక్క షెడ్యూలు

The plot No. 102 in L.P No. 310/82 in sy.No. 96 total extent of 266.66 sq. yards situated at Joharapuram, kurnool Town & District A.P bounded by.
East : Plot No. 105&106
West :33' width Road
North : plot No. 101
South : plot No. 103

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S. No.1180/2022

N.రాజ మహేశ్వర్ రెడ్డి @
N. రాజ మహేశ్వర రెడ్డి. ...వాది

-Vs-

P.రఘురామయ్య. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

P. రఘురామయ్య తండ్రి P. రామ్మోహన్, వ్యాపారం, పర్మినెంట్ ఇంటి నెం. 2-67, సంగపట్నం గ్రామం, అవుకు (మం), నంద్యాల జల్లా, ఇంటి నెం. 8-40-8-36, అయ్యప్పస్వామి నగర్, కల్లూరు, కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో వాది ప్రతివాది నుండి దావా మొత్తము రూ. 16,60,900/- లు, ఇందుపై ముందు వడ్డీ కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 6-1-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 6-1-2023

C. **లోకేశ్వరయ్య,**
C. **శాంతమూర్తి**
C. **పవన్ కుమార్,**
వాది పరం న్యాయవాదులు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A. NO. 448/2022 in O.S. No.1180/2022

N. రాజ మహేశ్వర్ రెడ్డి @
N. రాజ మహేశ్వర రెడ్డి. ...వాది/అర్జీదారు

-Vs-

P. రఘురామయ్య. ...ప్రతివాది /రెస్పాండెంటు

రెస్పాండెంటు (ప్రతివాది) కు నోటీసు

P. రఘురామయ్య తండ్రి P. రామ్మోహన్, వ్యాపారం, పర్మినెంట్ ఇంటి నెం. 2-67, సంగపట్నం గ్రామం, అవుకు (మం), నంద్యాల జల్లా, ఇంటి నెం. 8-40-8-36, అయ్యప్పస్వామి నగర్, కల్లూరు, కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో వాది ప్రతివాది నుండి దావా మొత్తము వగైరాలు రాగోరి దావా దాఖలు చేస్తు దావా మొత్తం కు పూచిగా షెడ్యూలు దాఖల ఆస్తిని హోల్‌జప్తి కోరి అర్జీ దాఖలు చేసినాడు. ఇందులో రెస్పాండెంటు (ప్రతివాది) అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 6-1-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు: 1. నంద్యాల జిల్లా అవుకు సబ్ - రిజిస్ట్రేషన్ జిల్లా, అవుకు (మం) సంగపట్నం గ్రామం లోని ఆస్తి వివరములు, సర్వే నెం.77, విస్తీర్ణం. 1.25 సెంట్లు.
తూర్పు. పువ్వాడి, రాజశేఖర్ భూమి, పడమర. మల్లు. నాగిరెడ్డి భూమి
ఉత్తరం. పేరం.సుంకిరెడ్డి భూమి, దక్షిణం.మల్లేపల్లి వెంకటసుబ్బారెడ్డి భూమి.
వాది మదింపు రూ. 8,00,000/- లు.
2. నంద్యాల జిల్లా అవుకు సబ్ - రిజిస్ట్రేషన్ జిల్లా, అవుకు (మం) సంగపట్నం గ్రామం లోని ఆస్తి వివరములు, సర్వే నెం.306, విస్తీర్ణం. 1.57 సెంట్లు.
తూర్పు. గోనసాని .వెంకట సుబ్బయ్య భూమి, పడమర. నొస్సం. శివశంకర రెడ్డి భూమి
ఉత్తరం. సింగనపల్లి ప్రజల భూమి, దక్షిణం. దూదేకుల చిన్న బాబయ్య భూమి.
వాది మదింపు రూ. 10,00,000/- లు.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : తేది : 6-1-2023

C. **లోకేశ్వరయ్య,**
C. **శాంతమూర్తి**
C. **పవన్ కుమార్,**
వాది/అర్జీదారు పరం న్యాయవాదులు, కర్నూలు.





మెడికల్ కళాశాల పనులను పరిశీలిస్తున్న జిల్లా ఇన్ఛార్జి మంత్రి

ఏప్రిల్ 15 వరకు రబీకి సాగునీరు

- జిల్లా ఇన్చార్జి మంత్రి అంజాద్ బాషా
- నీటి పారుదల సలహా మండలి సమావేశం
- ప్రాజెక్టులపై పలు సమస్యలు లేవనెత్తిన ఎమ్మెల్యేలు



నీటి పారుదల సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న ఇన్చార్జి మంత్రి అంజాద్ బాషా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ఏప్రిల్ 15 వరకు రబీ పంటలకు సాగునీరు అందించి రైతులకు భరోసా ఇవ్వాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్ఛార్జి మంత్రి ఎస్బి.అంజాద్ బాషా అధికారులకు సూచించారు. తమది రైతు ప్రభుత్వమని, సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని, తండ్రికి తగ్గ తనయుడుగా ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. గురువారం నంద్యాల కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి అంజాద్ బాషా అధ్యక్షతన జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్ఛార్జి మంత్రి మాట్లాడుతూ తెలుగు గంగ, కెసి కెనాల్, ఎస్ఆర్బిసి ప్రాజెక్టుల ద్వారా నంద్యాల, కడప జిల్లాల రైతాంగాన్ని ఆదుకునేందుకు నీటిపారుదల సలహా మండలి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ప్రజా ప్రతినిధుల అభ్యర్థన మేరకు ఏప్రిల్ 15 వరకు రబీలో సాగునీరు అందించేందుకు సమావేశం తీర్మానించినట్లు చెప్పారు. కెసి కెనాల్ ద్వారా 2 లక్షల 60 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, మెయింటనెన్స్ వచ్చేలా సమావేశాల్లో చర్చించి, ప్రజా ప్రతినిధుల దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్ కొరకు నిధులు ఉండేలా జిల్లా కలెక్టర్ చొరవచూపి ప్రిన్సిపల్ సెక్రెటరీ స్థాయిలో చర్చించాలన్నారు. నిధులు ఉంటేనే రైతులకు పూర్తిస్థాయిలో నీరు ఇవ్వగలమని తెలిపారు. కుందూ, సిద్దేశ్వరం, అలగనూరు ప్రాజెక్టుల కింద పంట కాలువల నిర్మాణాలకు నీటిపారుదల శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. జొలదరాశి, రాజోలి ,రిజర్వాయర్లకు భూ సేకరణకు నిధుల కేటాయింపులు జరిగేలా సిఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రజా ప్రతినిధుల అభిప్రాయం మేరకు వచ్చే సమావేశానికి సిఈ వచ్చేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

పలు సమస్యలను లేవనెత్తిన ఎమ్మెల్యేలు

సమావేశంలో ఎమ్మెల్యేలు పలు సమస్యలను లేవనెత్తారు. ప్రాజెక్టుల నిర్వహణకు మెయింటెనెన్స్ నిధులు లేకపోవడంతో పంటలకు సాగునీరు ఇవ్వలేక పోతున్నామని పేర్కొన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి జోక్యం చేసుకొని ఏప్రిల్ 15 వరకు రైతులకు సాగునీరు ఇస్తారా లేదా స్పష్టం చేయాలని అధికారులను ప్రశ్నించారు. వచ్చేది ఎన్నికల సీజన్ కావున సరిగా నీళ్లు ఇవ్వకుంటే ఎమ్మెల్యేలందరం నష్టపోతామని, నీరు ఇవ్వకుంటే తామే ప్రతిపక్షమై పోరాడుతామని అన్నారు. సిద్దాపురం కింద పిల్ల కాలువలు లేవని ఆయకట్టుకు ఎలా నీరు ఇస్తారని ప్రశ్నించారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ గోరుకల్లు రిజర్వాయర్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని గత మూడేళ్లుగా చెబుతున్నా అధికారులు పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. 12.4 టిఎంసికి బదులు 11 టిఎంసిల నీరే ఉంటుందని, ఒక టిఎంసి అధికారుల నిర్లక్ష్యం వల్ల నిల్వ ఉంచుకోలేక పోతున్నామని ఆవేదన చెందారు. వెలగమాన్ డ్యాం సమస్య 14 సంవత్సరాల నుండి అలాగే ఉందన్నారు. అలగనూరు రిజర్వాయర్ పనుల పరిస్థితి కూడా అలాగే ఉందని, ఇంజనీర్లు అంతా కలిసి రైతులకు అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ చీఫ్ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఆర్బిసి, తెలుగు గంగ, కెసి కెనాల్కు బడ్జెట్ విషయం ప్రభుత్వం దృష్టికి, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావాలన్నారు. నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన బాధితులకు జిఒ 98కు ప్రకారం న్యాయం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ఎల్ఎల్సికి 6 టిఎంసిలు నీరు ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మార్క్ఫెడ్ ఛైర్మన్ పిపి.నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ మండలి ఛైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, కర్నూలు జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, ఐడిసి ఛైర్మన్ గిరిజమ్మ, మున్సిపల్ ఛైర్మన్ మాబున్నిసా, ఏపిఎస్పిడిఎసిఎల్ డైరెక్టర్ శశికళ, జలవనరుల శాఖ ఎస్ఇ రెడ్డి శేఖర్ రెడ్డి, ఇంజనీర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల

పనులను వేగవంతం చేయాలి

- జిల్లా ఇన్ఛార్జి మంత్రి అంజాద్ బాషా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్ఛార్జి మంత్రి అంజాద్ బాషా సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ను ఆదేశించారు. గురువారం నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఒపి బ్లాక్ను ప్రారంభించడానికి వచ్చిన ఆయన కార్యక్రమం అనంతరం ఆర్ఏఆర్ఎస్ ప్రాంగణంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, జిల్లా కలెక్టర్లతో కలిసి పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తి చేసి వచ్చే ఏడాదిలోగా తరగతుల ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు.

శ్రీశైలం ఘాట్ రోడ్డులో

డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి : ఎస్పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

శ్రీశైలం వెళ్లే భక్తులు, వాహనాల డ్రైవర్లు ఘాట్ రోడ్డులో జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి పలు హెచ్చరికలు, సూచనలు జారీ చేశారు. గురువారం ఎస్పీ కార్యాలయం నుండి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కార్తీకమాసం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని గత వారం రామయ్య టర్నింగ్ నుండి సాక్షి గణపతి వరకు దాదాపుగా 50 నుండి 60 వాహనాలు సాంకేతిక కారణాల (వాహనాల బ్రేక్ డౌన్) వల్ల నిలిచిపోయాయని తెలిపారు. శని, ఆది, సోమవారాల్లో శ్రీశైలం వెళ్ళే తెలంగాణ, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, ఎపిలోని వివిధ ప్రాంతాల భక్తులు తమ ఫోర్ వీలర్స్ వాహనంతో పాటు తప్పనిసరిగా డ్రైవింగ్పై అనుభవం గల డ్రైవర్ను వెంట తీసుకెళ్లాలన్నారు. ఘాట్ రోడ్డులో వాహనాలను ఓవర్ టేక్ చెయ్యరాదని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. మోటార్ సైకల్పై వెళ్ళే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఎక్కడపడితే అక్కడ నిలపరాదని, పార్కింగ్ చేయరాదని హెచ్చరించారు. పోలీసులు సూచించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలు నిలపాలని, సాక్షి గణపతి వద్దకు కాలినడకన వెళ్ళి దర్శనం చేసుకోవాలని తెలిపారు. నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్తీకమాసం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం 170 మంది సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. వారు ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో వాహనాల పార్కింగ్ల వద్ద విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. ఈ వారం చివరి సోమవారం కావడం వలన అదనంగా 100 సిబ్బందిని నియమించామని పేర్కొన్నారు.

శ్రీశైలంలో కార్తీక సందడి



దర్శనం కోసం క్యూలో ఉన్న భక్తులు

ప్రజాశక్తి - శ్రీశైలం

కార్తీక మాసం పురస్కరించుకొని శ్రీశైలం క్షేత్రంలో భక్తుల రద్దీ పెరిగి శ్రీశైలం క్షేత్రం వెలుసోల్లుతోంది. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో ఉండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో శ్రీశైలం చేరుకొని పాతాళ గంగలో స్నానాలు ఆచరించి తెల్లవారుజాము నుండి స్వామి అమ్మ వాళ్ళని దర్శించుకునేందుకు క్యూలైన్లో వేచి ఉన్నారు భక్తుల రద్దీని దష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు తెల్లవారుజామున 3 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి సుప్రభాత సేవ మహా మంగళహారతి కార్యక్రమాల అనంతరం నాలుగు గంటల నుండి భక్తులకు దర్శనానికి అనుమతి ఇవ్వడం జరిగింది. సాయంత్రం నాలుగున్నర గంటల నుండి రాత్రి 11 గంటల వరకు దర్శనం ఏర్పరి చేయడం జరిగింది. భక్తుల రద్దీ అధికంగా ఉన్నందున ఆర్జిత అభిషేకాలు గర్భాలయ అభిషేకాలు రద్దు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పరిపాలన భవనం సిబ్బందికి ప్రత్యేక డ్యూటీలు కేటాయించడం జరిగింది క్యూలైన్లో ఉన్న భక్తులకు అల్పాహారం మంచినీరు ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులకు కార్తిక దీపాలు వెలిగించుకునేందుకు గంగాధర మండపం ఉత్తరం ఆడ వీధి ఏర్పాటు చేయడం జరిగింది. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నపూర్ణ భవనంలో 10:30 గంటల నుండి మూడు గంటల వరకు సాయంత్రం 6:00 నుండి 8:00 వరకు అల్పాహారాన్ని ఏర్పాటు చేయడం జరిగింది లడ్డు ప్రసాదాలను 9 కౌంటర్లలో భక్తులకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసి అవసరమైన లడ్డు ఇచ్చేందుకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్షేత్ర పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు ఈవో లవన్న ప్రధాన కూడలిలో వద్ద ప్రత్యేక పోలీసు పొందవచ్చును ఏర్పాటు చేయడం జరిగింది అంతేకాక భక్తులను అలోచించి ఎందుకు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. భక్తుల రద్దీన్ దష్టిలో ఉంచుకొని పరిపాలన భవనంలో పనిచేసే సిబ్బందికి కూడా ప్రత్యేక విధులు కేటాయించారు.

కనీస వేతనం రూ. 16 వేలు ఇవ్వాలి : సిఐటియు

- జిల్లా ఇన్ఛార్జి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతి

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్కు ఎంఓయు ప్రకారం కనీస వేతనం రూ. 16 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు కెఎండి గౌస్, వెన్న బాల వెంకట్లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటీ సిఎం అంజాద్ భాషా, ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలకు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డ్స్కు అనేక సంవత్సరాల నుండి పిఎఫ్ 1455 పోను 8080 రూపాయలు మాత్రమే వేతనం ఇస్తున్నారని చెప్పారు. 42 మంది సెక్యూరిటీ గార్డ్స్ అవసరం కాగా కేవలం 34 మందితో మాత్రమే పని చేయించుకుంటున్నారని, మిగిలిన 8 మంది జీతాలు ఎవరి ఖాతాలో జమవుతున్నాయో ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ సమాధానం చెప్పాలని అన్నారు. దాదాపు మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు.



మంత్రికి వినతి పత్రం అందజేసి సమస్యను వివరిస్తున్న సిఐటియు నాయకులు

అంగన్వాడీలో చెడిపోయిన గుడ్లు

అవుకు : అవుకు పట్టణంలోని అంగన్వాడీ సెంటర్లో పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు ఇచ్చే కోడిగుడ్లు చెడిపోయినవి ఇస్తుండడంతో వాటిని ఎలా తినాలని ప్రశ్నిస్తున్నారు. గురువారం అంగన్వాడీ సెంటర్లో రెండు సంవత్సరాల చిన్న పిల్లలకు నిర్వాహకులు కోడిగుడ్లను పంపిణీ చేశారు. వాటిని ఇంటికి తీసుకెళ్లి ఉడకబెట్టి పొట్టు తీయగా కోడుగుడ్డు లోపల నల్లగా మారి ఉండడం చూసి కుటుంబ సభ్యులు వీటిని పిల్లలకు ఎలా తినిపించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అంగన్వాడీ సూపర్వైజర్ నాగ సుంకమ్మను వివరణ కోరగా ఏజెన్సీలు అందించే గుడ్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గుడ్లలో లోపం ఎక్కడ ఉందని తెలుసుకొని విచారణ చేపడతామన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీ సెంటర్ల ద్వారా అందించే గుడ్లు నాణ్యమైనవి అందించాలని ప్రజలు కోరుతున్నారు.



అంగన్వాడీ సెంటర్లో ఇచ్చిన చెడి పోయిన గుడ్లు



దివ్యజ్ఞాన మందిరంలో గ్యార్మీ వేడుకలు

ఆళ్లగడ్డ : పట్టణంలోని బృందావనం కాలనీ ఎదురుగా ఉన్న దివ్యజ్ఞాన మందిరంలో గ్యార్మీ వేడుకలు సీనియర్ ఖలీఫా హుస్సేన్ బాష, పీఠాధిపతి(స్వామి) కుమారులు అన్వర్ బాష, ఇద్రుస్ భాష ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖలీఫా హుస్సేన్ భాష, మౌలానా అస్లాం రజా సాహెబ్, ఇద్రుస్ బాషాలు గ్యార్మి వేడుకల గురించి వివరించారు. అనంతరం చిన్నారులు ఆలపించిన నాథ్లు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మౌల్వి ముహమ్మద్ హుస్సేన్, ఖలీఫాలు జాకీర్ హుస్సేన్, రషీద్, జాకీర్, ఖాజా, ముస్తాక్, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

జిఒ 52ను రద్దు చేయాలి

- డిప్యూటీ సిఎంకు ఎపి గిరిజన ప్రజా సమాఖ్య వినతి

నంద్యాల అర్బన్ : ఎస్టీ జాబితాలోకి ఏ ఇతర కులాన్ని చేర్చినా గిరిజనులు తీవ్రంగా నష్టపోతారని, ఇటీవల ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు తీసుకువచ్చిన జీవో 52ను, శామ్యూల్ ఆనంద్ ఏక సభ్య కమిటీని రద్దు చేయాలని ఎపి గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కోరారు. గురువారం నంద్యాల జిల్లా ఆస్పత్రిలో ఒపి విభాగం భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి అంజాద్ భాషను, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషాలను జిపిఎస్ నాయకులు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు బాలు నాయక్, మల్లేష్ నాయక్, విక్రమ్, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు కెవి.సుబ్బారెడ్డి విద్యార్థి

ఆళ్లగడ్డ : పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మల్లేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డలోని వైపిపిఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిర్వహించిన 26వ రాష్ట్రస్థాయి జూనియర్ బాల,బాలికల సెపక్ తక్రా క్రీడలలో తమ విద్యార్థి శ్రీనివాసులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులును ప్రిన్సిపల్తో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు, అధ్యాపక బృందం అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్

రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



బుక్లెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి పాలనలో కుల మతాలకు, రాజకీయాల కతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తమ్మడపల్లె గ్రామ సర్పంచి వై.వెంకట్రామిరెడ్డి, ఎంపీటీసీ రాముడు నాయక్, పెద్ద తిమ్మయ్య, మాజీ సర్పంచ్ గోపాల్, విద్యా కమిటీ ఛైర్మన్ మధు, కుళాయి రెడ్డి, ఉప్పరి నెహ్రూ మద్దిలేటి, అంబటి వెంకటసుబ్బారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాంగోపాల్, జి గోపాల్, శ్రీను, బాలరాజు, మాదిగ శీలయ్య, సూరన్న, రంగన్న, పెద్ద రంగన్న, చిన్న రంగన్న, వెంకటేశ్వర రెడ్డి, బోయ మధు, బోయ నాయుడు, ఆదిమూలపు సుంకన్న, ఆదిమూలపు చిన్న సుంకన్న, ఎర్రబాలి సుంకన్న, జలుగు దుబ్బ రంగన్న, వై బాలస్వామి, ఎన్.ఓబులేష్, వై పెద్ద మద్దిలేటి, గొల్ల పెద్దన్న, శేఖర్, చిన్న తిమ్మయ్య మద్దిలేటి, మాదిగ తిరుపాలు, ఎంపీడీవో శివరామయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **పాణ్యం :** దేశంలోనే అత్యంత సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, వాటిని అమలు చేస్తున్న ఒకేఒక్క నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. పాణ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి హుస్సేన్ బీ, సర్పంచి పల్లవి, వైసిపి నాయకులు సూర్య నారాయణ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చందమామ బాబు, పాలం చంద్ర శేఖర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, ఎంపిడిఒ దస్తగిరి, ఎంఇఒ కోటయ్య, పంచాయతీ కార్యదర్శి అనురాధ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



బుక్లెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ రామేశ్వర రెడ్డి మృతి

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

మండలంలోని కలుగొట్ల గ్రామానికి చెందిన మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ రాజం రెడ్డి రమేశ్వర రెడ్డి (71) అనారోగ్యంతో గురువారం హైదరాబాద్లో ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. ఆయన గతంలో మూడు సార్లు సర్పంచ్గా, కోవెలకుంట్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్గా పదవులు చేపట్టి ప్రజలకు విస్తృత సేవలు అందించారు.



జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి : ఎపిడబ్ల్యుజెఎఫ్

ప్రజాశక్తి - ఉయ్యాలవాడ

జర్నలిస్టుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దయ్య యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఉయ్యాలవాడలో ఎపిడబ్ల్యుజెఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిఎస్టితో సంబంధం లేకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలన్నారు. బనగానపల్లె నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, కార్యదర్శి షాషావలి, విలేకరులు మద్దిలేటి, ఓవి నరసింహులు, రమణ, మహబూబ్ షరీఫ్, పాములేటి, రాముడు, సతీష్ కుమార్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దయ్య యాదవ్, నాయకులు

'గురురాజా'లో విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - నంద్యాల

గుంటూరు నగరం నంబూరు నందు ప్రపంచ తెలుగు బాలల పండుగ వి.వి.ఐ.టి బాలోత్సవ్-2022 పోటీల్లో శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయిలో 36 బహుమతులు సాధించిన సందర్భంగా గురువారం నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోని గురురాజా పాఠశాల ఆవరణంలో బహుమతి ప్రధానోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ఛైర్మన్ డాక్టర్ పి దస్తగిరి రెడ్డి తెలిపారు. బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవికృష్ణ విచ్చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ తెలుగు బాలల పండగలో జాతీయ స్థాయిలో 650 పాఠశాలల నుండి 13 వేల మంది విద్యార్థులు వివిధ రకాల అంశాల్లో పాల్గొనగా రాయలసీమలో తమ పాఠశాల విద్యార్థులు అత్యధిక బహుమతులు సాధించారని తెలియజేయుటకు సంతోషిస్తున్నామన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అపురూపమే వారి ఆలోచనలకు తగిన రీతిలో చక్కని శిక్షణ అందిస్తూ ఆల్ రౌండర్స్గా తీర్చిదిద్దుతున్నారనుటకు ఈ విజయాలే తార్కాణమని పాఠశాల విజయాలను ప్రశంసించారు. జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులకు చక్కని శిక్షణ అందించిన ఉపాధ్యాయ బృందాన్ని డైరెక్టర్ పి.మౌలాలి రెడ్డి, పి.షేక్షావలి రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు.



బహుమతులు అందచేస్తున్న అతిథులు



బహుమతులు సాధించిన విద్యార్థులు



గిరిజన సమస్యలపై మంత్రికి వినతి పత్రం అందిస్తున్న నాయకులు

గిరిజన హక్కుల కోసం పోరాటం

- 20వ వార్డు కౌన్సిలర్ మానిపాటి మురళి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 52కు, ఏకసభ్య కమిషన్కు వ్యతిరేకంగా రాష్ట్రంలోని గిరిజనులంతా ఏకమై కలిసికట్టుగా పోరాడి హక్కులను కాపాడుకోవాలని 20వ వార్డు వైసిపి కౌన్సిలర్, జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు మానిపాటి మురళి కోరారు. ఎమ్మార్వో కార్యాలయం ఎదుట చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష గురువారం మూడోరోజు కొనసాగింది. దీక్షకు జిల్లాలోని పలు గిరిజన సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 లక్షల జనాభా ఉన్న గిరిజనుల జాతులలో 40 లక్షల జనాభా ఉన్న బోయలను ఎస్టీ జాబితాలో చేర్చితే ఎస్టీలకు ఉన్న 6 శాతం రిజర్వేషన్లో తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ సిఎం అంజాద్ బాషను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రామతీర్థం రాజు, రామకృష్ణ, సుధాకర్, బాపురం, బాలాజీ, మధు, మద్దిలేటి, ఈశ్వరయ్య, కర్నూలు గిరిజన నాయకులు, ఎన్టిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

నిమ్మచెట్ల వాగు బ్రిడ్జిని పునఃనిర్మించాలి

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని గిద్దలూరు గ్రామం వెలుపల నిక్కినేనిపల్లి-లింగందిన్నెకు వెళ్లే దారిలో పురాతన నిమ్మ చెట్ల వాగు బ్రిడ్జికి రంధ్రాలు పడి కూలడానికి సిద్ధంగా ఉందని, వెంటనే పునఃనిర్మించాలని గిద్దలూరు గ్రామ ప్రజలు అధికారులను కోరారు. గురువారం స్థానికులు మీడియాతో మాట్లాడుతూ బ్రిడ్జిపై గుంతలు పడిన చోట రాళ్లు వేసి పూడ్చారని, కానీ ఎన్నోసార్లు కిందపడి చాలామందికి గాయాలయ్యాయని తెలిపారు. కొత్త వారైతే ద్విచక్ర వాహనాలపై వెళ్లాలన్నా, ఆటోలు వెళ్లాలన్నా చాలా ఇబ్బందిగా ఉందన్నారు. సంబంధిత అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి నిమ్మ చెట్ల వాగు బ్రిడ్జిని పునఃనిర్మించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.



దెబ్బతిన్న బ్రిడ్జి



లెక్కల మాస్టర్‌ను నియమించాలని ఆందోళన

ప్రజాశక్తి - చాగలమర్రి

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయిని నియమించాలంటూ పదవ తరగతి విద్యార్థినీలు, తల్లిద ండ్రులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సంద ర్భంగా విద్యార్థినీలు, తల్లిదండ్రులు మాట్లాడుతూ స్థానిక పాఠశా లలోని గణిత ఉపాధ్యాయిని గత కొన్ని రోజులుగా పాఠశాలకు రావడం లేదని తెలిపారు. తోటి ఉపాధ్యాయులను, హెచ్‌ఎంను అడగగా మెడికల్ లీవ్‌పై వెళ్ళారన్నారు. ప్రస్తుతం తమ పిల్లలకు గణితం బోధించే వారు లేక పదవ తరగతి విద్యార్థినీల భవిష్యత్తు అగమ్య గోచరంలో పడిందన్నారు. ఇది ఇలా ఉండగా స్థానిక పాఠశాలలో గణిత ఉపాధ్యాయినికి ,ప్రధానోపధ్యాయురాలికి మధ్య మనస్పర్థలు,ఇటీవల విద్యార్థినీల తల్లిదండ్రులతో గొడవలు జరగడం వల్లే ఈ విధంగా జరిగిందని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ విద్యార్థినీల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని జిల్లా ఉన్నతాధికారులు గణిత పాఠాలు బోధి ంచేందుకు ఉపాధ్యాయురాలిని ఏర్పాటు చేయాలని పలువురు కోరారు.

చెంచులకు బెడ్ షీట్‌ల పంపిణీ

ప్రజాశక్తి - వెలుగోడు

వేల్పనూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న వెలుగోడు పట్టణ వాసి లింగన్న గురువారం గండిపేట శివారులో నివాసముంటున్న చెంచులకు బెడ్ సీట్లను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం నందమూరి హీరోల స్ఫూర్తితో తన భార్య కూతురు తమ్ముడు జ్ఞాపకార్థంగా కష్టాలలో ఉన్న పేదవారికి సహాయం అందించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే నేడు చెంచుగూడెంలోని ప్రతి కుటుంబానికి ఒక బెడ్ సీటు చొప్పున పంపిణీ చేశామని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం శ్రీనివాసులు, నందమూరి సేవా సమితి సభ్యులు హుస్సేన్ సాహెబ్, ముజీబ్, రామకృష్ణ, సీట్ల శ్రీను, వలి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరి గోడకు శంకుస్థాపన

ప్రజాశక్తి - బేతంచర్ల

మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో, ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడకు, ముస్లిం మైనార్టీ జిల్లా కన్వీనర్ ఎస్ మూర్తు జావలి గురువారం శంకుస్థాపన చేశారు. మూర్తు జావలి మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల కాలంగా సిమెంట్ నగర్ గ్రామంలో ముస్లింలు స్మశాననికి ప్రహరీ గోడ లేనందున ఇబ్బందులు పడేవారన్నారు. ఈ విషయాన్ని మంత్రి బుగ్గన దృష్టికి తీసుకొని వెళ్లగా పది లక్షల రూపాయలు నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రహరీ గోడ నిర్మాణం త్వరగా పూర్తి అయితే ముస్లింలకు ఇబ్బందులు ఉండవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోరిమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, యాకోబు మహమ్మద్, జాకీర్, సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి చెకుముఖి పరీక్షలు

ప్రజాశక్తి - ప్యాపిలి

ఈ నెల18వ తేదీన బాలుర పాఠశాలలో మండల స్థాయి చెకుముఖి పరీక్షలను నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ సీనియర్ నాయకులు లతీఫ్, లక్షణ్ నాయక్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ మొదటగా పాఠశాల స్థాయిలో గెలుపొందిన వారు మండల స్థాయి పరీక్షలు రాసి సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే వారికి బోజన వసతి పోసా గ్రూప్ వారు ఏర్పాటు చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరప్ప, శాంతి కుమార్, రమేష్ నాయుడు, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

పోరాటాల ద్వారా హక్కులను సాధించుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

కార్మికుల హక్కులను పోరాటాల ద్వారానే సాధించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు యేసు రత్నం పేర్కొన్నారు. గురువారం బండి ఆత్మకూరు మండల కేంద్రంలోని జనార్ధర్ స్వామి కళ్యాణ మండపంలో సిఐటియు రెండవ మహాసభలు సిఐటియు నాయకురాలు సుమలత, వెంకటరమణ, సుశీలమ్మల అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా సిఐటియు అధ్యక్షులు యేసు రత్నం, సిఐటియు జిల్లా కార్యదర్శి నాగరాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు తోట మద్దులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా స్కీం వర్కర్లను తక్కువ జీతంతో ఊడిగం చేపించుకుంటున్నాయ న్నారు. కార్మికుల చట్టంలోని హక్కులను అమలు పరచకుండా కాంట్రాక్టు, బేసిక్, ఒప్పంద కార్మికులుగా తీసుకుంటూ మోసం చేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో సంఘటితంగా పోరాడి తమకు రావలసిన పనికి తగ్గ జీతం, ఈఎస్ఐ, పిఎఫ్, జిపిఎఫ్, సౌకర్యాలు పొందాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు, హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ మహాసభల సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గత మూడు సంవత్సరముల సిఐటియు మండల కమిటీ చేసిన పోరాటాలు ఇంకా చేయవలసిన పోరాటాల పైన మూడు సంవత్సరాల నివేదికను సభలో ప్రవేశపెట్టారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు, వివోఏలు, వీఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.



సిఐటియు మండల మహాసభల్లో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు యేసు రత్నం

సిఐటియు నూతన కమిటీ ఎన్నిక

బండి ఆత్మకూరు మండల సిఐటియు రెండో మహాసభల్లో సిఐటియు మండల కన్వినింగ్ కమిటీ కన్వీనర్‌గా స్రవంతి, కో కన్వీనర్‌గా వెంకట రమణమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూతన సిఐటియు కన్వీనర్ స్రవంతి, వెంకటరమణ మాట్లాడుతూ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని కార్మికుల సహకారంతో నాయకుల సహకారంతో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు.

విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు : ఎడిఎ

ప్రజాశక్తి - పాములపాడు

రైతు భరోసా కేంద్రాలలో విఏఏ, విహెచ్ఎలు విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు ఉంటాయని ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ హెచ్చరించారు. గురువారం నాడు పాములపాడు మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో రైతు భరోసా కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బందితో మండల వ్యవసాయ అధికారి పణీశ్వ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, విలేజ్ ఆర్టికల్చ్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. రైతు భరోసా కేంద్రాలలో సమయపాలన పాటించి విధులు నిర్వహించాలన్నారు. రైతులకు అందుబాటులో ఉండి పనులు చేయాలన్నారు. సరైన సమయ ంలో రైతులకు సంబంధించి రిపోర్టులను ఎప్పటికప్పుడు పంపించాలన్నా రు. రబిలో అమలవుతున్న పొలంబడి, ఎన్ ఎఫ్ ఎస్ ఎం, పంట నమోదు, పీఎం కిసాన్ వంటి పథకాలకు అర్హులైన రైతులను గుర్తించి రైతులకు చేరవేయాలి అన్నారు. రైతులకు జవాబుదారితనంగా చేయాలని సూచించా రు. నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖ పరమైన చర్యలు కచ్చితంగా ఉంటాయన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న ఎడిఎ ఆంజనేయ

ఆప్తులను కోల్పోవడం బాధాకరం : ఎమ్మెల్యే

సాంప్రదాయ బద్ధంగా చల్లా పెద్దకర్మ

ప్రజాశక్తి - అవుకు

దివంగత ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ చల్లా భగీరథ్ రెడ్డిలు ఇద్దరు మా కుటుంబానికి ఎంతో ఆప్తులని, వారిని కోల్పోవడం చాలా బాధా కరమని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం చల్లా భవన్‌లో దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథ్ రెడ్డి పెద్దకర్మ కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిం చారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు చల్లా సూర్యప్రకాశ్ రెడ్డి, అవుకు మండ లాధ్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డి, చల్లా విజయభాస్కర్ రెడ్డి, చల్లా అమర్నాథ్ రెడ్డి, చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, చల్లా రఘునాథరెడ్డి, దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మోట్ల రామిరెడ్డి, ఐవి పకీర రెడ్డి, చల్లా అభిమానులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దకర్మ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చల్లా కుటుంబ సభ్యులు

క్లాప్ ఆటో డ్రైవర్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

క్లాప్ ఆటో డ్రైవర్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్షులు దర్శనం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చే వేతనాలలో కోత విధించరాదని, పిఎఫ్, ఈయస్ఐ అమలు, పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ముందు ఆటోలను నిలిపి 3వ రోజు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో క్లాప్ ఆటో డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి ఏజెన్సీకి చెందిన జనరల్ మేనేజర్ ఆటోలను తీసుకువెళ్తామని, ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమని అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని గత 3 రోజులుగా ఆందోళన చేస్తున్న ఏజెన్సీ వారు స్పందించకపోవడం తగదన్నారు. తక్షణం రెండు నెలల వేతనం చెల్లించాలని, లేనిపక్షంలో ఆటోలను బయటకు తీసే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో క్లాప్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న క్లాప్ ఆటో డ్రైవర్లు

రైతుల ప్రయోజనాలే లక్ష్యం : సొసైటీ చైర్మన్ ఉషనయ్య

ప్రజాశక్తి - నందికొట్కూరు

గ్రామీణ ప్రాంత రైతులకు పంట రుణాలు తదితర ప్రయోజనాలను చేకూర్చడమే సహకార బ్యాంకు లక్ష్యమని సహకార సొసైటీ చైర్మన్ ఉసేనయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద 69వ వారోత్సవాలను పురస్కరించుకొని సహకార సొసైటీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పిఏసిఎస్ ద్వారా లభించే పంట రుణ సదుపాయం, పెట్టుబడి, బంగారు ఆభరణాల ద్వారా రుణ సహాయం, వడ్డీరేట్లు, డిపాజిట్లు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. పంట ఋణాలకు సంబంధించి రూ లక్ష లోపు తీసుకునే రైతులకు వడ్డీ రహిత రుణాలను అందజేయాలని చెప్పారు. ఈ సందర్భంగా సహకార సొసైటీ లక్ష్యాలు, బ్యాంకు ద్వారా రైతులకు ఒనగూరే సదుపాయాలను సొసైటీ అధికా రులు వివరించారు. అనంతరం సొసైటీ డైరెక్టర్‌లు సుబ్బారెడ్డి చాంద్ బాషా వెంకటరమణ. సొసైటీ సీఈఓ రబ్బాని అశోక్ కుమార్ చంద్రశేఖర్, గిరి రెడ్డి మేనేజర్ సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్

ఉపాధ్యాయ బదిలీల జీవో విడుదల చేయాలి

- ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్

ప్రజాశక్తి- ప్యాపిలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఉపాధ్యాయులకు బదిలీల జీవో తక్షణమే విడుదల చేయాలని ఎస్‌టియు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎస్‌టియు కార్యాలయంలో వారు మాట్లాడుతూ అనేక రోజుల నుంచి ప్రభుత్వం ఉపాధ్యాయులకు బదిలీలు నిర్వహిస్తామని చెబుతూ కాలయాపన చేస్తోందన్నారు. ఇటీవల కాలంలో 146 మంది ఉపాధ్యాయులకు ప్రభుత్వ జీవో రూపంలో బదిలీలు చేస్తున్నట్టు బదిలీ ప్రతిపాదన జాబితా బయటికి రావడం వల్ల ఉపాధ్యాయ బదిలీలు జరుగుతాయా లేదా అనే ఆందోళనలో ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. తక్షణమే ప్రభుత్వము అక్రమ బదిలీలు ఆపి ఇచ్చిన మాట ప్రకారం అందరికీ బదిలీల జీవోను తక్షణమే విడుదల చేసి బదిలీలు నిర్వహించాలని కోరారు. వివిధ సబ్జెక్టులలో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు తక్షణమే స్థానాలు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్‌టియు మండల ప్రధాన కార్యదర్శి చిన్నపరెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి ఇందిరమ్మ, మనోహర్, ఉపాధ్యాయులు శేష నాయక్, చంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి

సీఎం ప్రైజ్ మనీ క్రీడలు ప్రారంభం

ప్రజాశక్తి - నందికొట్కూర్

నందికొట్కూరు పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం ప్రైజ్ మనీ క్రీడలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గురువారం మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. క్రీడాకారులకు సంబంధించిన బ్రోచర్లను విడుదల చేశారు. వాలీబాల్,కబడ్డీ పోటీలు వయసుతో నిమిత్తం లేకుండా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా చైర్మన్ ఎంపీడీవో శోభారాణి,కన్వీనర్ పెరుమాళ్ళ శ్రీనాథ్,నంద్యాల షాప్ కోఆర్డినేటర్ స్వామి దాస్ రవికుమార్, ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి, జూపాడు బంగ్లా జడ్పిటిసి జగదీశ్వర్ రెడ్డి, పగిడ్యాల జడ్పిటిసి దివ్య,నాగిరెడ్డి, ఆర్టీసీ బాబు, సుద్ది రెడ్డి రమేష్ రెడ్డి, శ్రీకాంత్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మందుల విక్రయాలు నిలిపివేత

చాగలమర్రి : ఎరువులు, పురుగుల మందులు విక్రయించే దుకాణదారులు సరైన పత్రాలు లేకపోతే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ హెచ్చరించారు. చాగలమర్రి పట్టణంలోని డిగ్రీ కళాశాల కాంప్లెక్సు శ్రీ లక్ష్మీనరసింహ ఏజన్సీస్ పురుగుల మందుల దుకాణాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన పత్రాలు లేని మందులను నిలిపేశామని తెలిపారు. పురుగుల మందుల నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపడం జరిగిందని వివరించారు. పత్రాలు లేకుండా అమ్మకాలు జరిపితే స్టాకును సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.



ఎంపిక అయిన విద్యార్థులతో కరస్పాండెంట్ సవిత్ నాథ్

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు జ్యోతి విద్యానికేతన్ విద్యార్థులు

ప్రజాశక్తి - కోయిలకుంట్ల

పట్టణంలోని జ్యోతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు వీరభద్రారెడ్డి, దేవేశ్వర్, దీపక్ మూర్తిలు రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సింధూరి, కరస్పాండెంట్ సవిత్‌నాథ్ రెడ్డిలు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16న జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా జట్టు ఎంపికలో ప్రతిభ కనబరచి ఈ నెల 18, 19 తేదీలలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. వ్యాయమ ఉపాధ్యాయులు పరమేశ్వర్ రెడ్డి, సురేష్, పార్వతి, శృతి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న క్రీడా సంబరాల పోస్టర్ విడుదల

ప్రజాశక్తి - పాణ్యం

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకొని ఈ నెల 19న జరుగుతున్న జగనన్న క్రీడా సంబరాల పోస్టర్‌ను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గురువారం విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 19న పాణ్యం ప్రభుత్వ పాఠశాల మైదానంలో వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ ఆటలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెచ్‌ఎం జిలాన్ బాషా, పిడిలు నాగన్న, చంద్రావతమ్మ పాల్గొన్నారు.

విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా కె.గోపాల్

నంద్యాల కలెక్టరేట్ : జిల్లా విద్యాశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్-2 పోస్టుకు కె.గోపాల్‌ను నియమిస్తూ పాఠశాలల డైరెక్టరేట్ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. అందులో భాగంగా గురువారం కె.గోపాల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్-2గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారిణి అనురాధను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

బేతంచెర్ల : మండల కేంద్రంలోని దుర్గా పేట కాలనీకి చెందిన గజ్జి తిమ్మమ్మ కుమారుడు గజ్జి మధు కుమార్ (28) గురువారం తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారము.. మధు కుమార్ గత కొంతకాలంగా మద్యానికి బానిసగా మారి ఏ పనికి వెళ్లకుండా ఉండేవాడు. అందుకు కుటుంబ పరిస్థితులు బాగా లేనందున జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు మృతదేహాన్ని బనగాలపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన కమిషనర్

నంద్యాల అర్బన్ : నంద్యాల పట్టణంలోని 20వ వార్డు ఎన్‌జిఒ కాలనీ లలితా నగర్ సచివాలయంను మునిసిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి గురువారం తనిఖీ చేశారు. సిబ్బంది రికార్డ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం లలితా నగర్‌లో కొత్తగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను, మునిసిపల్ పార్కును డిఇలు జయభారత రెడ్డి, శ్రీనివాస రెడ్డితో కలిసి కమిషనర్ పరిశీలించారు. ప్రథమనంది వద్ద జరుగుతున్న బయోఎంజైమ్ మురుగునీటిని శుద్ధి చేసే ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. మునిసిపల్ ఇంజనీర్ రమణమూర్తి, ఎఇ ప్రకాష్‌లు పాల్గొన్నారు.

'తెలుగు కవిత్వంలో ఆధునిక ధోరణలు'పై సదస్సు

కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - నంద్యాల

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక గ్రంథాలయంలో 'తెలుగు కవిత్వంలో ఆధునిక ధోరణులు' అంశంపై సదస్సు, కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయాధికారి ఎస్ .రాధా బాయి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కవులు అన్నెం శ్రీనివాస రెడ్డి, డాక్టర్ .కిషోర్ కుమార్ (డెంటిస్ట్), ఎస్ .మాబు బాషా, ఎస్ .మహమ్మద్ రఫి, గ్రందే నరేంద్ర సదస్సులో పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయం, పర్యావరణం, యువశక్తి, దేశభక్తి, తెలుగు బాష ఔన్నత్యం తదితర అంశాలపై కవులు తమ కవితలు వినిపించారు. కవులను గ్రంథాలయాధికారి ఎస్ .రాధా బాయి, శ్రీధర్‌లు ఘనంగా సత్కరించారు. **కోవెలకుంట్ల :** పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ప్రసాద్ కవి సమ్మేళనంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇన్చార్జి పి.రామదాసు, పుస్తక నిక్షిప్త నిర్వాహకుడు జగన్, రిటైర్డ్ ప్రిన్సిపల్ రాధాకృష్ణమూర్తి, నాగయ్య, వెంకటేశ్వరెడ్డి, రజియా, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **గోస్పాడు :** గోస్పాడులోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి వజ్రాల భవాని ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు 'మొబైల్ ఫోన్ వాడకం-లాభనష్టాలు' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. **బనగానపల్లె :** అక్షర సంపదతో ఎవరైనా కవిగా మారవచ్చని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కవి శ్రీరాములు పేర్కొన్నారు. పట్టణంలోని గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహ్మద్ ఆధ్వర్యంలో 'కవి సమ్మేళనం' నిర్వహించారు. కవులను శాలువా సన్మానించి గ్రంథాలయ అధికారి బషీర్ అహ్మద్ మెమొంటోళను అందజేశారు .ఉపాధ్యాయులు, విశ్రాంత గ్రంథాలయ అధికారి రాఘవ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి బాల తిమ్మారెడ్డి అన్నారు. పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. **కొత్తపల్లి :** విజ్ఞాన కేంద్రాలకు గ్రంథాలయాలు నిలయమని గ్రంథాలయాలకు వెళ్లడం విద్యార్థులు చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలని గ్రంథాల యాధికారి కౌసల్య తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర వివరించారు. వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** గ్రంథాలయ అధికారి మధు ఆధ్వర్యంలో జిడ్పి, హైస్కూల్, కస్తూర్బా, ఆదర్శ పాఠశాల్లో వ్యాసరచన చిత్రలేఖనం పోటీలను నిర్వహించి, బహుమతులను అందజేశారు.



కొత్తపల్లి : విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఇబిసి ద్వారా రెడ్లకు రిజర్వేషన్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

కేంద్ర ప్రభుత్వం ఈబిసి ద్వారా రెడ్ల కులస్తులకు రిజర్వేషన్ కల్పిస్తుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం వనభోజనం కార్యక్రమం నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రెడ్ల వంశానికి చెందిన కాశిరెడ్డి నాయన, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, యోగివేమన చిత్రపటాలకు ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రెడ్ల సంఘం మండల గౌరవ అధ్యక్షులు గుండం శేషి రెడ్డి, యాగంటి రెడ్డి, లాయర్ మాధవరెడ్డి, కాపులపల్లి బాల తిమ్మారెడ్డి, గాలి మద్దిలేటి రెడ్డి, మండల రెడ్ల సంఘం అధ్యక్షుడు కె.వెంకటరామిరెడ్డి, సెక్రటరీ ఏ.రఘునాథరెడ్డి, కోశాధికారి కే సుబ్బారెడ్డి, సభ్యులు పండ్లాపురం రవీంద్రారెడ్డి, కష్టారెడ్డి, యాగంటి పల్లె శివరామిరెడ్డి, జమ్మి సుబ్బారెడ్డి, లాయర్ జగన్నాథ్ రెడ్డి తదితరులు జరిగింది.

విత్తన ధ్రువీకరణ తప్పనిసరి

ప్రజాశక్తి - నందికొట్కూరు

పోబలంబడిలో ఉన్న రైతులందరికీ విత్తన ధ్రువీకరణ తప్పనిసరిగా చేయించుకోవాలని నందికొట్కూర్ వ్యవసాయ అధికారి బి శ్రావణి,గ్రామ వ్యవసాయ అధికారి శాంత రాజు తెలిపారు. గురువారం నందికొట్కూరు మండల పరిధిలోని మల్యాల గ్రామంలో. పొలంబడి, తోటబడి, గుడ్ అగ్రిగామి ప్రాక్టీస్, విత్తన ధ్రువీకరణపై ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పిఎం కిసాన్, ఎన్ పిసిఐ లింక్ చేసుకోవాల్సిన మండలం లోని రైతుల జాబితాను రైతుభరోసా కేంద్రాల్లో తప్పనిసరిగా అతికించి రైతులకు తెలియజేయాలని అన్నారు. వివిధ వ్యవసాయ శాఖల్లో రైతు భరోసా, పిఎం కిసాన్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

22న జగనన్న క్రీడల జట్ల ఎంపిక

ప్రజాశక్తి - ఆత్మకూరు

సీఎం ప్రైజ్ మనీ టోర్నమెంట్‌లో భాగంగా జగనన్న క్రీడా సంబరాలను పురస్కరించుకొని ఈనెల 22వ తేదీన ఆత్మకూరు నందు కెవికె స్టేడియం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానము నందు వాలీబాల్, క్రికెట్, కబడ్డీ పోటీల జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు శ్రీశైలం నియోజకవర్గ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ పి. ప్రభాకర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో పాల్గొనడానికి జగనన్న స్పోర్ట్స్ క్లబ్లో మెంబర్ అయి ఉండి, 18 సంవత్సరాలు పైబడిన వారు ఎవరైనాను పాల్గొనవచ్చు అన్నారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు నంద్యాల జిల్లాలో నిర్వహించే ఎంపిక పోటీలలో పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు.

మొబైల్ ఆధార్ సేవలు వినియోగించుకోవాలి : ఎంపిడిఒ

బండి ఆత్మకూర్ : మండలంలోని ప్రజలు తమ పిల్లలకు ఆధార్‌లో మార్పుల కోసం మొబైల్ ఆధార్ సేవలు వినియోగించుకోవాలని ఎంపీడీవో వాసుదేవ గుప్తా తెలిపారు. ఈనెల 18, 19 తేదీలలో ఎర్రగుంట్ల గ్రామంలో, 23వ తేదీ పార్లపల్లి గ్రామంలో, 24, 25వ తేదీలలో ఎర్నపాడు గ్రామంలో మొబైల్ ఆధార్ సేవలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

జూపాడుబంగ్లా: జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో మంజులావాణి సూచించారు. గురువారం తంగెడంచ, జూపాడుబంగ్లా గ్రామ సచివాలయాలను ఎంపీడీవో సందర్శించారు. అనంతరం ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. గ్రామాల్లో చేపడుతున్న సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఆమె పర్యటించి పలు అభివృద్ధి పనులు, కార్యాలయాలను పరిశీలించారు. గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి వివిధ పథకాల సంబంధించి ప్రదర్శించిన అర్హుల జాబితా లను పరిశీలించారు. గ్రామంలోని ఇళ్ల స్థలాల లేఅవుట్‌ను సందర్శించి ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.

ఘనంగా దస్తగిరి స్వామి వేడుకలు

ప్రజాశక్తి - బేతంచర్ల

మండల పరిధిలోని బలపాలపల్లి గ్రామంలో వెలసిన దస్తగిరి స్వామి వేడుకలు గ్రామ పెద్దలైన, పోలూరు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, పోలూరు రాఘవరెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం నాడు బలపా లపల్లె గ్రామంలోని భక్తులు వాయిద్యాలతో జెండాలతో ఊరేగింపుగా,స్వామివారిని చేరుకొని,ఫతేహాల్ సమర్పించి, శ్రద్ధలతో, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు, చిన్నలు పెద్దలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమయం పాటించని అధికారులకు మెమో : ఎంపిడిఒ

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని పలు గ్రామాల్లో పనిచేస్తున్న అధికారులు సమయ వేళలు పాటించకపోవడంతో పలు శాఖ అధికారులకు మెమోలు జారీ చేయడం జరిగిందని ఎంపీడీవో మేరీ తెలిపారు. గురువారం కొత్తపల్లి నందికుంట సచివాలయాలతో పాటు పలు సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయ వేళలు పాటించని అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ప్రతి అధికారి సమయం లోపు బయోమెట్రిక్ వేయాలన్నారు.

జిల్లా పోటీలకు విద్యార్థినులు ఎంపిక

ప్రజాశక్తి - అవుకు

అవుకులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు కౌశల్ క్విజ్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోటీలకు 8వ తరగతి వైష్ణవి, 9వ తరగతి నాగ సుధా, పదవ తరగతి గౌతమిలు ఎంపికయ్యారని చెప్పారు. అనంతరం వారిని అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిట్టపల్లె సచివాలయాన్ని ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మండలంలోని మిట్టపల్లె సచివాలయాన్ని గురువారం ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఈఓఆర్డీ పాపారాయుడులు గురువారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సమయపాలన పాటిస్తూ సచివాలయంలో సిబ్బంది ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండి విధులు నిర్వర్తించాలని వారు సూచించారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని, హెల్త్ సెంటర్ ను పరిశీలించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు దుప్పట్లు, ప్లేట్లు పంపిణీ

పాణ్యం : మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ హుస్సనయ్య దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకొని విద్యారంగంలో ముందుకు సాగాలన్నారు. అనంతరం ఆహారం, చదువు, పిల్లల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసరావు

పరిశుభ్రతతో ఆరోగ్యం : కమిషనర్

ప్రజాశక్తి - ఆత్మకూర్

మన కాలనీలు శుభ్రంగా ఉంటే మన కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉంటారని ఆత్మకూరు మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని పద్మావతి ఉన్నత పాఠశాల లో క్లీన్ ఆత్మకూర్ క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన వీధిని తన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా వీధుల్లో ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించేందుకు అవసరమైన బుట్టలను ప్రతి ఇంటికి అందజేయడం జరిగిందని వాటి ప్రాధాన్యతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆశ .హెచ్ఎం ముర్తుజావలి, సురేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ జీవన్ కుమార్, ఏఈ ఓబులేసు, కౌన్సిలర్ పాణ్యం పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన భూమా

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

కర్నూలు జిల్లా ఆదోని పర్యటనలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి గురువారం గౌరవప్రదంగా కలిశారు. అనంతరం చంద్రబాబునాయుడు రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నంద్యాల టిడిపి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



మాజీ సిఎంతో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

విలువ లేని ఉత్తర్వులతో

వాల్మీకులను మోసం చేస్తున్నారు : వాల్మీకి యువసేన

ప్రజాశక్తి - బేతంచర్ల

విలువ లేని ఉత్తర్వులతో ప్రభుత్వాలు వాల్మీకులను ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని వాల్మీకి యువసేన నాయకులు పేర్కొన్నారు. గురువారం బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ కొత్తపల్లి గ్రామంలో వాల్మీకి సంఘం మండల గౌరవాధ్యక్షులు పుట్టపాశం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. వైఎస్ఆర్‌పి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఖచ్చితమైన జీవో చట్టాన్ని అమలు చేయడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చెరువు పల్లె మధు, చెరువు పల్లె మద్దయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, తిరుమలేశ్వర్లు, మద్దిలేటి, భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులు రుణాలను సకాలంలో చెల్లించాలి

ఆత్మకూరు : రైతులు సహకార సొసైటీ నుండి తీసుకున్న అప్పులు సహకారంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పాలని సహకార సబ్ డివిజనల్ అధికారి ఎస్. సుబ్బ లక్ష్మమ్మ కోరారు. ఆత్మకూర్ రైతు సహకార సంఘం కార్యాలయం 69వ సహకార మహోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. గురు వారం సహకార కార్యాలయంలో సహకార సబ్ డివిజనల్ అధికారి ఎస్. సుబ్బ లక్ష్మమ్మ మాట్లాడారు. అనంతరం రైతు సేవా సంఘం అధ్యక్షుడు బైరాపురం షేక్ మహబూబ్ బాషా, సంఘం అధ్యక్షులు ఎస్ సురేష్ మాట్లాడారు. బి లోకేశ్వరి, ఎస్ అన్వర్ బాష, ఏ రాజశేఖర్, మోమిన్ మునీర్, అబ్దుల్లా, నబి సాహెబ్, ఇబ్రహీం పాల్గొన్నారు.